దొంగాపోలీసు.. దొరికితేనే కేసు

● వాహన చోరీ ఘటనలపై ఉదాసీనత

న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తావిభాగం

శ్రీకాకుళం నగరంలోని రెల్లివీధిలో ఈ నెల 9న ద్విచక్ర వాహనం చోరీకి గురైంది. మరుసటి రోజు ఉదయం రెండో పట్టణ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మాస్కు ధరించిన ఓ యువకుడు బండి తీసుకెళ్తున్నట్లు సీసీ ఫుటేజీలో గుర్తించినా ఇంతవరకు కేసు నమోదు చేయలేదు. అడిగితే దొరికితే చూద్దామని పంపించేశారు. జిల్లాలోని చాలా ఠాణాల్లో ఇదే పరిస్థితి నెలకొంటోంది. ఫిర్యాదులు స్వీకరిస్తున్నారనే తప్ప కేసు నమోదు చేయకుండా తాత్సారం చేస్తున్నారు.

జిల్లాలో తరచూ ద్విచక్ర వాహన చోరీలు జరుగుతున్నాయి. బండి పోగొట్టుకున్న బాధితులు పోలీసు స్టేషన్లకు వెళ్తే ఫిర్యాదు స్వీకరించి వదిలేస్తున్నారు. కేసు నమోదు చేయట్లేదు. కొన్ని ఘటనల్లో ఉన్నతాధికారుల ఒత్తిడి మేరకు మాత్రమే చర్యలు తీసుకుంటున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా కనిపిస్తోంది. జిల్లా కేంద్రంతో పాటు పలాస-కాశీబుగ్గ, ఇచ్ఛాపురం, ఆమదాలవలస, టెక్కలి, నరసన్నపేట, పాతపట్నం, హిరమండలం, కొత్తూరు, రణస్థలం ప్రాంతాల్లో వాహనం పోతే బాధితులు రోజుల తరబడి స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తోంది.

సమాధానం చెప్పరు.. రసీదూ ఇవ్వరు..

బైక్ చోరీలు ఎక్కువగా రాత్రి సమయాల్లోనే జరుగుతున్నాయి. కొందరు నిందితులు వాటిపై వెళ్లి వేరే చోట నేరాలకు పాల్పడుతున్నారు. అలాంటప్పుడు యజమానిని పోలీసులు అనుమానితుడిగా భావించి స్టేషన్‌కు పిలిచి విచారిస్తున్నారు. సకాలంలో బాధితుడు ఫిర్యాదు చేస్తే మాత్రం కేసులు నమోదు చేయకుండా.. రసీదు ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారు. చాలా చోట్ల సమాధానం చెప్పే పరిస్థితి కూడా ఉండట్లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● 2024లో 34, 2025లో 29, ఈ ఏడాది ఇప్పటి వరకు 9 మాత్రమే బైక్ చోరీ కేసులు నమోదు చేశారు. వాస్తవానికి పోయిన బండ్లు వందల సంఖ్యలో ఉన్నాయి.

● కేసు నమోదు చేస్తే నిర్ణీత సమయంలో పరిష్కరించాలి. లేదంటే ఉన్నతాధికారులకు సమాధానం చెప్పాలి. నమోదు చేయకుంటే ఆ సమస్య ఉండదనే చాలా మంది పోలీసులు భావిస్తున్నారు.

● దొంగలు దొరికితే.. అప్పటికప్పుడు బైక్ చోరీ కేసులు పెట్టి నిందితుల నుంచి వాటిని రికవరీ చూపిస్తున్నారు.

నమోదు చేయాల్సిందే.. ద్విచక్ర వాహనాలు చోరీకి గురైనట్లు ఫిర్యాదు వస్తే తప్పనిసరిగా విచారణ చేపట్టాలి. విషయం తెలిసిన వెంటనే కేసు నమోదు చేసి రసీదు ఇవ్వాలి. అన్ని సాంకేతిక ఆధారాలు సేకరించాలి. త్వరితగతిన దర్యాప్తు చేసి నిందితులను పట్టుకోవాలి. ఆ దిశగా పోలీసులు చర్యలు తీసుకోవాల్సిందే.
– పి.శ్రీనివాసరావు(అదనపు ఎస్పీ)

అల్లుకున్న నిర్లక్ష్యం

వైకాపా హయాంలో రూ.లక్షల వ్యయంతో ప్రారంభించిన ప్రాధాన్యత భవన నిర్మాణాలు చాలా చోట్ల పూర్తి కాలేదు. గుత్తేదారుకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు మధ్యలోనే నిలిపేశారు. వాటి చుట్టూ పనికిరాని మొక్కలు పెరిగిపోయాయి. మరి కొన్ని ప్రాంతాల్లో పునాదులు పగుళ్లదేరాయి. ఉన్నతాధికారులు స్పందించి వాటిని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గార మండలం కొర్లాంలో పనికిరాని మొక్కల మధ్యన ఉన్న రైతు సేవా కేంద్ర నిర్మాణాన్ని చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, గార

చూసేది..మేసేది.. కలిసిమెలిసే..!

● తీరంలో ఖాళీ స్థలాలపై అక్రమార్కుల కన్ను
● వైకాపా, కూటమి నేతలు ఏకమై దోపిడీ

మంచినీళ్లపేట గ్రామంలో ఖాళీగా ఉన్న 80 సెంట్ల ప్రభుత్వ భూమిని వైకాపాకు చెందిన కొందరు ఆక్రమించారు. మట్టితో చదును చేసి ప్లాట్లుగా విభజించారు. వాటిలో కొన్నింటిని ఇప్పటికే నిబంధనలకు విరుద్ధంగా విక్రయించేశారు.

ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం

సముద్ర తీర ప్రాంతాల పరిరక్షణకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నా.. అధికారుల పర్యవేక్షణ లోపంతో అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్లపేట గ్రామంలోని తీరం ప్రాంతమే అందుకు నిదర్శనం. ఇక్కడ కోస్టల్ రెగ్యులేషన్ జోన్(సీఆర్‌జడ్) నిబంధనలకు విరుద్ధంగా భూముల్ని ఆక్రమించి.. అమ్మేస్తున్నారు. స్థానిక వైకాపా, కూటమి నేతలు ఏకమై దందా కొనసాగిస్తున్నారు. విషయం అధికారులకు తెలిసినా ఎవరూ పట్టించుకోకపోవడం గమనార్హం.

● మంచినీళ్లపేటలో తీరానికి సమీపంలోనే కూటమికి చెందిన ఓ నేత భవన నిర్మాణాలు చేపడుతున్నారు. నకిలీ పత్రాలు సృష్టించి.. రిజిస్ట్రేషన్ చేయించి అమ్మేస్తున్నారు. ఇటీవల విషయం తెలుసుకున్న అధికారులు ఆ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేశారు.

● ఇక్కడే ఓ వైకాపా నాయకుడు ఏకంగా 30 సెంట్ల వరకు ఆక్రమించి ఇల్లు నిర్మిస్తున్నారు. మరికొంత భూమిని పలువురికి స్థలం రూ.3 లక్షల చొప్పున అమ్మేశారు.

● తీరానికి 500 మీటర్ల లోపల ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు. మంచినీళ్లపేటలో 300 మీటర్లలోపే ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలపై కొందరు వైకాపా నేతలు కన్నేశారు. అధికారులతో సంబంధం లేకుండానే తెల్లకాగితంపై సంతకాలు పెట్టించుకుని సర్కారు జాగాలను అప్పనంగా అమ్మేసి సొమ్ము చేసుకుంటున్నారు. కొందరు కూటమి నేతలు సైతం వారితో జతకట్టి అక్రమ దందా కొనసాగిస్తున్నారు.

చాలా చోట్ల ఇదే తీరు..

● జిల్లాలోని చాలా మత్స్యకార గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. తీరంలో ఇష్టానుసారం భూ క్రయవిక్రయాలకు పాల్పడుతున్నారు.

● అనుమతుల్లేకుండానే భవన నిర్మాణాలు చేపడుతున్నా.. నకిలీ పత్రాలతో దందా జరుపుతున్నా రెవెన్యూ అధికారులు కనీసం కన్నెత్తి చూడట్లేదు.

● గ్రామస్థాయిలో కొందరు నేతలు నిరక్షరాస్యులైన మత్స్యకారుల అజ్ఞానాన్ని ఆసరాగా చేసుకుని ప్రభుత్వ స్థలాలను నిబంధనలకు విరుద్ధంగా వారికి అంటగట్టి మోసగిస్తున్నారు.

చర్యలు తీసుకుంటాం.. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించడం చట్టరీత్యా నేరం. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. క్షేత్రస్థాయిలో పరిశీలించి.. సంబంధిత వ్యక్తులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం. ఈ విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదు. – ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జేసీ

830 గ్రామాల్లో పల్లెనిద్ర: ఎస్పీ

గార(కళింగపట్నం), న్యూస్‌టుడే: ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకునేందుకు జిల్లాలోని 830 గ్రామాల్లో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తెలిపారు. జిల్లావ్యాప్తంగా పలు గ్రామాల్లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో పల్లెనిద్ర చేపట్టారు. అందులో భాగంగా గార మండలం కళింగపట్నంలో సోమవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో ఎస్పీ పాల్గొన్నారు. ముందుగా స్థానిక సచివాలయ ఆవరణలో గ్రామస్థులతో సమావేశం నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు అంతా సహకరించాలని కోరారు. ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. ఆయన వెంట సీఐ పైడపునాయుడు, ఎస్సై సీహెచ్ గంగరాజు ఉన్నారు.

కళింగపట్నం సచివాలయ ఆవరణలో స్థానికులతో మాట్లాడుతున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి

బిందు సేద్యం.. అంతా జాప్యం

● సూక్ష్మనీటి సాగు పరికరాల కోసం రైతుల నిరీక్షణ
● ఎల్‌నినో వేళ సకాలంలో అందిస్తేనే ప్రయోజనం

న్యూస్‌టుడే, పొందూరు

జి.సిగడాం మండలం బాతువ గ్రామంలో సొంతనిధులతో పరికరాలు ఏర్పాటు చేసుకొని సాగుచేస్తున్న మొక్కజొన్న పంట

ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది ఖరీఫ్ సాగు ఆశాజనంగా లేదు. వర్షాభావ పరిస్థితులు వెంటాడుతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. బోర్లు ఒట్టిపోతున్నాయి. సకాలంలో నీటి తడులు అందక అరకొరగా వేసిన పైర్లు ఎండిపోతున్నాయి. ఇలాంటి తరుణంలో ఆదుకుంటాయని భావించిన సూక్ష్మనీటి సాగు పరికరాల సరఫరాలో తీవ్ర జాప్యం నెలకొంది. దరఖాస్తులు చేసుకున్న వారికి ఎదురుచూపులు తప్పట్లేదు.

● జిల్లాలో సూక్ష్మనీటి సాగు పథకం అమలు నత్తనడకన సాగుతోంది. దరఖాస్తుదారులకు సకాలంలో పరికరాలివ్వట్లేదు. 200 హెక్టార్లకు సంబంధించి రైతులు తమ వాటా సొమ్ము చెల్లించినా నెలల తరబడి నిరీక్షిస్తూనే ఉన్నారు. రణస్థలం, లావేరు, జి.సిగడాం, పొందూరు, ఎచ్చెర్ల, కవిటి, సోంపేట మండలాల్లో సూక్ష్మసేద్యం ఎక్కువగా జరుగుతుంది. ఆయా చోట్ల కొబ్బరి, అరటి, బొప్పాయి, పుచ్చ, మొక్కజొన్న, మామిడి, జీడి, కోకో, మిరప, పత్తి, ఆయిల్‌పామ్ రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందలేకపోతున్నారు.

జిల్లాలో ఇదీ పరిస్థితి..	సంవత్సరం: 2026-27	లక్ష్యం: 1,200 హెక్టార్లు	సర్వే జరిగింది: 600 హెక్టార్లు	దరఖాస్తుదారులు: 1,400 మంది	కేటాయించిన కంపెనీలు: 5

రాయితీలు ఇలా..

డ్రిప్ విధానంలో ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు 5 ఎకరాల కంటే తక్కువ భూమి ఉంటే 100 శాతం, 5 నుంచి 10 ఎకరాల మధ్య ఉంటే 70 శాతం, 10 ఎకరాలపైన ఉంటే 50 శాతం రాయితీపై పరికరాలిస్తారు. బీసీ, ఓసీ చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం రాయితీ వర్తిస్తుంది. స్ప్రింక్లర్ల విధానంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 50 శాతం రాయితీ వర్తిస్తుంది.

దిక్కులేక అప్పులపాలు..

● ఈ ఏడాది జూన్ నుంచి వర్షపాతం తక్కువగానే ఉంది. ఇలాంటి సమయంలో బిందు, తుంపర పరికరాలను అందజేస్తే రైతులకు ప్రయోజనకరంగా ఉంటుంది.

● జిల్లాకు నిర్దేశించిన కంపెనీల్లో 50 శాతం కూడా చురుగ్గా పని చేయకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని, కళ్లెదుటే ఎండిపోతున్న పంటల్ని వదులుకోలేక కొందరు అప్పులు చేసి సొంతంగా పరికరాలు కొనుగోలు చేసుకుంటున్నారు.

● 'చెల్లింపుల సమస్యల కారణంగా కంపెనీలు ప్రక్రియను ఆలస్యంగా ప్రారంభించాయి. 70 ఎకరాలకు సంబంధించి పరికరాలొచ్చాయి. త్వరలో దరఖాస్తుదారులు అందరికీ అందించేలా చర్యలు తీసుకుంటాం' అని ఏపీఎంఐపీ పీడీ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు.

మాట్లాడుతున్న మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

సకల హంగులతో కొత్తమ్మతల్లి ఆలయాభివృద్ధి

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కోటబొమ్మాళి మండలంలోని కొత్తమ్మతల్లి ఆలయాభివృద్ధికి బృహత్ ప్రణాళిక అమలు చేయనున్నట్లు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఆలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 కోట్లతో సకల హంగులు కల్పిస్తామని చెప్పారు. వచ్చే నెలలో జరిగే జాతర మహోత్సవాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉత్సవ ఏర్పాట్లపై చర్చించారు. ఆ వేడుకలకు ప్రత్యేకాధికారిగా టెక్కలి ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి వ్యవహరిస్తారని మంత్రి స్పష్టం చేశారు. ప్రతిసారి సమావేశాలు నిర్వహించడం, చర్చించడం సరికాదన్నారు. ఉత్సవాలపై బుక్‌లెట్ సిద్ధం చేసుకుని దాని ప్రకారం చర్యలు తీసుకోవడం అవసరమన్నారు. సమావేశంలో అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జీజీహెచ్ ఆర్‌ఎంవోగా సుధాలక్ష్మి

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజనాసుపత్రి(జీజీహెచ్) సివిల్ సర్జన్ ఆర్‌ఎంవోగా డి.సుధాలక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు ఉన్నతాధికారులు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏలూరులో ప్రోగ్రాం అధికారిగా పని చేస్తున్న ఈమె ఉద్యోగోన్నతిపై ఇక్కడికి రానున్నారు.

ఆదర్శం.. మీ దాతృత్వం

● సొంత నిధులతో కళాశాలల్లో అభివృద్ధి పనులు

చింతాడ శరత్‌బాబు

ఈ చిత్రం చూసి ఇదేదో మంత్రులు, ఉన్నతాధికారుల ఛాంబర్ అనుకుంటే మీరు పొరబడినట్లే. ఇది ఇచ్ఛాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యుని గది. ఇక్కడి ప్రిన్సిపల్ శరత్‌బాబు సొంత నిధులు రూ.3.20 లక్షలు వెచ్చించి కళాశాలలో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. రెండేళ్ల కిందట ఈయన బాధ్యతలు తీసుకున్నప్పుడు గదులన్నీ పైకప్పు పెచ్చులూడి పడుతుండేవి. ముఖద్వారం వద్ద ఇనుప గేట్లు ఊగిసలాడుతుండేవి. పరిసరాలు అధ్వానంగా ఉండేవి. కళాశాల నిధులు కూడా లేకపోవడంతో సొంత డబ్బులతోనే తొలుత ప్రవేశద్వారాన్ని తీర్చిదిద్దారు. ప్రహరీ ఎత్తు చేయించారు. ర్యాంపు, బాలికల మరుగుదొడ్ల నిర్మాణం, ఇతర పనులకు రూ.1.40 లక్షలు వెచ్చించారు. మరో రూ.1.80 లక్షలతో కార్యాలయం, ప్రిన్సిపల్ గదులను ఆధునికీకరించారు. దీన్ని ప్రభుత్వ విప్ త్వరలో ప్రారంభించనున్నారు. ఈయన మందస జూనియర్ కళాశాలలో పని చేసినప్పుడు సైతం రూ.2 లక్షలు ఖర్చు చేసి ముఖద్వారం, ప్రహరీ, ఇతర పనులు చేయించారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కరుణించండి.. కష్టాలు తీర్చండి

● పీజీఆర్ఎస్‌కు 163 వినతులు

సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, చిత్రంలో జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను కోరారు. శ్రీకాకుళం నగరంలోని జడ్పీ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి 163 వినతులు వచ్చాయి. కలెక్టర్‌తో పాటు జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సహాయ కలెక్టర్ హరిఓం పాండ్య వాటిని స్వీకరించారు. అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి 63 ఫిర్యాదులొచ్చాయి. ● జలుమూరు మండలం లింగాలవలస పంచాయతీలోని 70 మంది ఓటర్లను రెండు కిలోమీటర్ల దూరంలోని దరివాడ పంచాయతీలో విలీనం చేయొద్దని గ్రామస్థులు కలెక్టర్‌ను కోరారు.
● కొత్తూరు, హిరమండలం, భామిని మండలాల్లోని ఓ ప్రైవేటు విద్యా సంస్థలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమకు యాజమాన్యం జీతాలు చెల్లించడం లేదని వాపోయారు. 38 మందికి రూ.8.25 లక్షల వరకు చెల్లించాల్సి ఉందని, తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

రైతేరాజు 6లో

గ్రూప్ -2 ఆఫ్‌లైన్ బ్యాచ్ - సెప్టెంబర్-1(నేడే), 9 AM
ఆన్‌లైన్ క్లాసులు కూడా లభ్యం, గ్రూప్ 1&2
APP- Play Store
RS REDDY INSTITUTE
8374315777
9491601342
గురజాడ లైబ్రరీ ఎదురుగా, బాలాజీ జంక్షన్, విజయనగరం

ఉన్నా లేనట్లే.. సేవలు అందట్లే

● ఫిజియోథెరపీ విభాగాన్ని వేధిస్తున్న సమస్యలు

న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

కీళ్లు, కండరాలు, మెడ, భుజాలు, వెన్నెముక నొప్పులతో బాధపడేవారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. అలాంటి వారికి మందుల కంటే ఫిజియోథెరపీ ద్వారా త్వరగా సాంత్వన లభిస్తుంది. పక్షవాతం రోగులకూ వ్యాయామ చికిత్స బాగా ఉపయోగపడుతుంది. అంతటి ప్రాధాన్యమున్న విభాగాన్ని బాలారిష్టాలు వెంటాడుతున్నాయి. శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజనాసుపత్రిలో అన్ని పరికరాలున్నా.. మౌలిక వసతులు, సిబ్బంది కొరత కారణంగా సేవలు సక్రమంగా అందట్లేదు.

● ఆసుపత్రిలోని ఫిజియోథెరపీ విభాగానికి రోజూ 90 నుంచి 120 మంది వరకు రోగులు చికిత్సకు వస్తున్నారు. ఇన్‌పేషెంట్లు 20 మంది వరకు ఉంటున్నారు. గతంలో ఈ విభాగంలో యంత్రాలు లేకపోవడంతో వచ్చిన రోగులకు పూర్తిస్థాయి సేవలందేవి కాదు. ఆ సమస్యపై 'ఈనాడు'లో కథనం ప్రచురించగా అధికారులు స్పందించి.. సుమారు రూ.4 లక్షల విలువైన ఆధునిక యంత్రాలు సమకూర్చారు. అప్పటి నుంచి ఓపీ గణనీయంగా పెరిగింది.

అరకొర వసతుల మధ్యే వ్యాయామ చికిత్స చేస్తున్న వైద్యులు

ఇదీ పరిస్థితి..

● కీలకమైన అల్ట్రాసౌండ్, ఐఎఫ్‌టీ, వాక్స్ బాత్ పరికరాలు ఉన్నా ప్రత్యేక గదులు లేకపోవడంతో ఉపయోగించుకోలేని పరిస్థితి నెలకొంది. రూ.లక్షల విలువైన పరికరాలు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి.

● ఓపీ, ఐపీకి సరిపడా సిబ్బంది లేరు. ప్రస్తుతం ఇద్దరు వైద్యులు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. ఐసీయూలో డిప్యుటేషన్‌పై మరో వైద్యురాలిని ఫిజియోథెరపీ సేవలకు నియమించినా ఆమె మూడు రోజులు మాత్రమే అందుబాటులో ఉంటున్నారు.

● దివ్యాంగశాఖ ఆధ్వర్యంలో నియమితులైన ఓ వైద్యుడు, ఎఫ్ఎన్‌వో సేవలను జులై 31 నుంచి నిలిపేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు చేశారు. వీరికి ఏడాదిన్నర నుంచి జీతాలు కూడా చెల్లించడం లేదు.

వసతులు మెరుగుపరుస్తాం.. ఫిజియోథెరపీ విభాగంలో వసతులు మెరుగుపరుస్తాం. సహాయక సిబ్బంది కొరతను అధిగమించేందుకు ట్రైనీలను అందుబాటులో ఉంచాం. వైద్యుల నియామకానికి సంబంధించి కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపించాం. ఆయన ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటాం.
– డా.జి.సౌమిని, సూపరింటెండెంట్. ప్రభుత్వ సర్వజనాసుపత్రి

పదవీ విరమణ శుభాకాంక్షలు

41 సంవత్సరాలపాటు నిష్కళంక ప్రభుత్వ సేవకు వందనం! నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, సేవాభావంతో ప్రజల మనస్సులలో "ప్రజలమనిషి"గా నిలిచిన మీరు ఉద్యోగ విరమణ (31-8-26) చేసిన సందర్భంగా మా హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ భావిజీవితం నిండునూరేళ్లు అష్టైశ్వర్య ఆయురారోగ్యాలతో ఆనందంగా సాగాలని కోరుకుంటూ...

గౌ॥ శ్రీ గరిమెళ్ల వెంకటరవికుమార్ గారు
మండలపరిషత్ అభివృద్ధి అధికారి (MPDO)
పోలాకి మండలం, శ్రీకాకుళం జిల్లా

భార్య: శ్రీమతి నాగకుమారి
Jr. Lecturer, GJC, నరసన్నపేట

కుమారుడు: వెంకటసాయిశ్రవణ్
Software Developer
కోడలు: శ్రీమతి కావ్యపూర్ణిమ Architect

కుమార్తె: వెంకటసాయిజయశ్రీ
Software Engineer

బంధుమిత్రులు, శ్రేయోభిలాషుల అభినందనలతో..

33 కిలోమీటర్లు.. రూ.55.70 కోట్లు

● దోలా-పోలాకి-నౌపడ(డీపీఎన్) రహదారికి నిధులు మంజూరు
● మూలపేట పోర్టుకు అనుసంధానంతో మరింత ప్రయోజనం

న్యూస్‌టుడే, సంతబొమ్మాళి

రెండు వరుసల రహదారిగా మారనున్న రోడ్డు ఇదే

నరసన్నపేట, టెక్కలి నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. దోలా-పోలాకి-నౌపడ(డీపీఎన్) రహదారి విస్తరణకు నిధులు మంజూరయ్యాయి. 33.20 కిలోమీటర్ల మేర 7 మీటర్ల వెడల్పుతో రెండు వరుసలుగా విస్తరించేందుకు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ రూ.55.70 కోట్లు ఇవ్వడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. సంతబొమ్మాళి పాలేశ్వరస్వామి కూడలి నుంచి వడ్డివాడ, పిన్నింటిపేట, దోలా మార్గాల్లో రాకపోకలకు అంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇరుకుగా ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు తప్పించే అవకాశం లేక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రోడ్డు దుస్థితిపై 'ఈనాడు'లో పలు కథనాలు ప్రచురించినా గత వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. కూటమి అధికారంలోకి వచ్చాక కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, అచ్చెన్నాయుడు చొరవ చూపి.. నిధుల మంజూరుకు కృషి చేశారు.

● నౌపడ మూడు రోడ్ల కూడలి నుంచి 3 కి.మీ. దూరంలో మూలపేట పోర్టు ఉంది. అక్కడ పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం కృషి చేస్తోంది. వాటికి సైతం ఉపయోగపడేలా రహదారిని పిన్నింటిపేట, ప్రియాగ్రహారం, వనవిష్ణుపురం, బోరుభద్ర కూడలి, వడ్డివాడ, సంతబొమ్మాళి కూడలి, వడ్డితాండ్ర, నౌపడ మూడు రోడ్డు కూడలి వరకు అభివృద్ధి చేయనున్నారు.

● పోలాకి సమీపంలోని వనిత మండలం వంతెన కూడా పూర్తయితే ఇదే దారి గుండా సులువుగా జిల్లా కేంద్రానికి చేరుకోవచ్చు. జాతీయ రహదారిపై వాహనాల రద్దీ తగ్గుతుంది.

● మత్స్యకారుల గ్రామాలతో పాటు నరసన్నపేట, నౌపడ, టెక్కలి ప్రాంతాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది.

● త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి.. రహదారి పనులు ప్రారంభిస్తామని ఆర్అండ్‌బీశాఖ ఏఈలు హరనాథ్, జగదీశ్ తెలిపారు.

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాల్సిందే

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగులు, పింఛనుదారుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఏపీ ఐకాస అమరావతి జిల్లా అధ్యక్షుడు బి.వి.వి రాజు డిమాండు చేశారు. రాష్ట్రశాఖ కార్యాచరణలో భాగంగా సోమవారం జడ్పీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పీజీఆర్ఎస్‌లో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యమ కార్యాచరణ ప్రకటించిన అనంతరం ప్రభుత్వ పెద్దలు తమ నాయకుడు బొప్పరాజు వెంకటేశ్వర్లుపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా ఉద్యోగులు ఎప్పుడూ కృషి చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వి.రమణ, అసోసియేట్ ఛైర్మన్ కె.దామోదరరావు, మహిళా విభాగం ఛైర్మన్ కె.ప్రవల్లికప్రియ, ప్రధానకార్యదర్శి జి.అరుణకుమారి, రెవెన్యూ సర్వీసుల సంఘ కార్యదర్శి సోనీకిరణ్, కోశాధికారి మురళీధర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఏపీ ఐకాస అమరావతి ప్రతినిధులు

కొత్త జంట కోరుకునే పెళ్లికానుక
వివాహ ప్రకటనలపై ప్రత్యేక రాయితీ
● శుభాకాంక్షలు
● ధన్యవాదాలు
● వివాహ ఆహ్వానాలు
ఈనాడులో వివాహ ప్రకటన ఇవ్వటం ద్వారా మీ ప్రతిష్ఠను పెంచుకోండి. నవీన రీతిలో ఆహ్వానించి బంధుమిత్రులను అలరించండి. అదీ అతి తక్కువ ఖర్చుతో
వివరాలకు: ఈ క్రింది ఈనాడు కార్యాలయాన్ని లేదా మీ సమీపంలోని ఈనాడు ఏజెంటును సంప్రదించండి.
Contact: 8008597609

(c) eenadu

ఎస్పీ గ్రీవెన్స్‌కు 63 వినతులు

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: పలాస మండలంలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన ఓ వీఆర్వో భూ దస్త్రాలను తన వద్దే ఉంచుకుని ప్రభుత్వ భూములను సైతం ఫోర్జరీ సంతకాలతో అమ్మేస్తున్నారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని సవరబాణాపురం గ్రామానికి చెందిన బాధితులు ఎస్పీ మహేశ్వరరెడ్డికి ఫిర్యాదు చేశారు. ఆర్మీ ఉద్యోగికి ప్రభుత్వం ఇచ్చిన భూమిని సైతం దస్త్రాలు మార్చి విక్రయించారంటూ బాధితులు పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఎస్పీ వినతులు స్వీకరించారు.

★ పూర్వీకుల నుంచి తమకు సంక్రమించిన ఆస్తులకు నకిలీ పత్రాలు సృష్టించి కొత్తూరు మండలం కలిగాంకు చెందిన రావాడ అరుణకు మారి ఆక్రమించుకున్నారని అదే గ్రామానికి చెందిన అలికాన శ్రీనివాసరావు ఆరోపించారు. 70 సెంట్ల భూమిని కబ్జా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు మొత్తం 63 ఫిర్యాదులు అందజేశారు.

ప్రథమ చికిత్సపై అవగాహన పెంచుకోవాలి

శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులతో నిర్వాహకులు

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఆపద సమయాల్లో ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ప్రథమ చికిత్సపై అవగాహన పెంచుకోవాలని రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షుడు పి.జగన్మోహనరావు పిలుపునిచ్చారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఎనిమిది రోజులుగా జరుగుతున్న శిక్షణ సోమవారంతో ముగిసింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 16 మంది అభ్యర్థులు తర్ఫీదు పొందారు. వారికి ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డా.జి.ఆర్.శ్రీకాంత్, ప్రోగ్రాం మేనేజర్ గొలివి రమణ, కె.సత్యనారాయణ, పెంకి చైతన్య, ఏవో నర్సింగరావు, హర్ష, అనురాధ పాల్గొన్నారు.

నోటీసులు లేకుండా పరిశ్రమ మూసివేయడం తగదు

జిల్లా పరిషత్తు కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ట్రాన్స్‌వరల్డ్ గార్నెట్ కార్మికులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: సీఐటీయూ ఆధ్వర్యంలో ట్రాన్స్‌వరల్డ్ గార్నెట్ కార్మికులు జిల్లా పరిషత్తు కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా పరిశ్రమ మూసి వేయడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని చెప్పారు. జిల్లా యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకుని న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సూరాడ రమేష్, జి.బండారి, బి.రాజేష్, ఆదినారాయణ, నారాయణరావు, శ్రీరాములు, జనార్దనరావు, ధనంజయరావు పాల్గొన్నారు.

కవిటిలో అట్లాస్ మాత్ కనువిందు

పచ్చని చెట్ల మధ్య భారీ రెక్కలతో అరుదైన 'అట్లాస్ మాత్' కనువిందు చేసింది. కవిటిలోని బెందాళం చక్రధర్, లక్ష్మీప్రసాద్ ఇంటి పూలతోటలో సోమవారం ప్రత్యక్షమైంది. సుమారు అడుగు విస్తీర్ణంలో రెక్కలు విప్పిన ఈ భారీ సీతాకోకచిలుకను చూసేందుకు స్థానికులు ఆసక్తి చూపారు. రెక్కలు చివర పాము తల ఆకారంలో ఉండటం దీని ప్రత్యేకత. దీనిపై ఉద్యానశాఖ అధికారి మాధవీలత మాట్లాడుతూ.. అతిపెద్ద మాత్ జాతుల్లో ఇది ఒకటని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

చికెన్ ధరలు

రకం (కిలో రూ.ల్లో)	బ్యాగ్‌లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	160	275	295

Maharajah's College (Autonomous)
VIZIANAGARAM, ANDHRA PRADESH
Affiliated to Andhra University, Accredited by NAAC with B Grade,
Recognized by UGC under 2(f) and 12(B) Sections
Estd: 1879
Web: www.mracollegevzm.com Email: principalmrac@gmail.com
Contact No: 94916 00623

WALK-IN-INTERVIEW FOR FACULTY

All the eligible candidates are requested to attend the Walk-in-Interview for the following post with Original Certificates and one set of Xerox copies of qualification certificates with Aadhaar and PAN Cards on 07-09-2026 at 10.00 AM at MANSAS Office, Fort, Vizianagaram.

Designation	Specialisation	Eligibility
Assistant Professor	Microbiology/equivalent relevant Life Science discipline.	A minimum of 55% marks in Post-Graduation from a recognized university with CSIR/ICAR-NET/APSET/Ph.D.

Interested candidates can email their resume with relevant documents to principalmrac@gmail.com on or before 05-09-2026 and attend the Interview on 07-09-2026. Salary as per norms.
The management has the right to fill or not to fill the above posts and also to cancel the advertisement, if suitable applications are not available.

PRINCIPAL CORRESPONDENT

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda **బ్యాంక్ ఆఫ్ బరోడా**
నరసన్నపేట బ్రాంచ్, రాజేశ్వరీ థియేటర్ ఎదురుగా, ఆర్‌టిసి కాంప్లెక్స్ దగ్గర, నరసన్నపేట-532421, ఆంధ్రప్రదేశ్, ఫోన్: 08942-276477, Mob:7995565175, ఇ మెయిల్: narsri@bankofbaroda.bank.in

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము బ్యాంక్ ఆఫ్ బరోడా, నరసన్నపేట బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 (54 యొక్క 2002) నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు: శ్రీ కొన్న రమణబాబు (ఋణగ్రహీత) మరియు శ్రీమతి చిగురుపల్లి శాంతికుమారి (ఋణగ్రహీత)** వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది:30.04.2026** నాటికి **రూ.58,78,280/-** (అక్షరాల యాభై ఎనిమిది లక్షల డెభ్బై ఎనిమిది వేల రెండు వందల ఎనభై రూపాయలు మాత్రమే) + వర్తించని వడ్డీ **రూ.31,407.74** (అక్షరాల ముప్పై ఒక్క వేల నాలుగు వందల ఏడు రూపాయల డెబ్బై నాలుగు పైసలు మాత్రమే) + అన్‌సర్వీస్డ్ వడ్డీ **రూ.1,82,193.88 పై.** (అక్షరాల ఒక్క లక్ష ఎనభై రెండు వేల నూట తొంభై మూడు రూపాయల ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే) + కాంపౌండింగ్ వడ్డీ రూ.1,256/- (అక్షరాల ఒక్క వెయ్యి రెండు వందల యాభై ఆరు పైసలు మాత్రమే) + తేది: **01.05.2026** నుండి వర్తించని వడ్డీ + లీగల్ మరియు ఇతర ఛార్జీలు మొ॥నవి, నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.07-05-2026న** డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్సు 2002 నందలి రూలు 8 ప్రకారము **తేది.25-08-2026న** దిగువ పేర్కొన్న ఆస్తి స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం **తేది:30.04.2026** నాటికి **రూ.58,78,280/-** (అక్షరాల యాభై ఎనిమిది లక్షల డెబ్బై ఎనిమిది వేల రెండు వందల ఎనభై రూపాయలు మాత్రమే) + వర్తించని వడ్డీ **రూ.31,407.74** (అక్షరాల ముప్పై ఒక్క వేల నాలుగు వందల ఏడు రూపాయల డెబ్బై నాలుగు పైసలు మాత్రమే) + అన్‌సర్వీస్డ్ వడ్డీ **రూ.1,82,193.88 పై.** (అక్షరాల ఒక్క లక్ష ఎనభై రెండు వేల నూట తొంభై మూడు రూపాయల ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే) + కాంపౌండింగ్ వడ్డీ రూ.1,256/- (అక్షరాల ఒక్క వెయ్యి రెండు వందల యాభై ఆరు పైసలు మాత్రమే) + తేది: **01.05.2026** నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్/ఇతర ఛార్జీలు మొ॥నవి, **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి యొక్క ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత/తనఖాదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

ఐటెమ్ నెం.1: ఆంధ్రప్రదేశ్, శ్రీకాకుళం జిల్లా, సంతబొమ్మాళి మండలం, సంతబొమ్మాళి గ్రామం మరియు పంచాయితీ, సంతబొమ్మాళి రెవెన్యూ గ్రామం, ఆర్‌ఎస్.నెం.248-4, 248-7ఎ & 248-2 లోని మొత్తం 493.02 చ॥గ॥లలో 250 చ॥గ॥లు విస్తీర్ణం అందు గల క్రింద, మొదటి మరియు రెండవ అంతస్తులతో కూడిన నివాస ఆర్‌సిసి భవనం. **మొత్తం భౌతిక ఆస్తికి హద్దులు : కొలతలు: తూర్పు నుండి పడమర :** 50 అ॥లు లేదా 15.240 మీ॥లు, **ఉత్తరం నుండి దక్షిణం:** 45 అ॥లు లేదా 13.716 మీ॥లు.

పైన తెలిపిన కొలతలు మధ్య గల ఏరియా 250 చ॥గ॥ల ఖాళీ స్థలంగా ఉంది.

మొత్తం ఆస్తికి హద్దులు : కొలతలు: తూర్పు: రోడ్డు మరియు కొన్న రమణబాబు గారి మిగతా ఆస్తి, హక్కుదారు యొక్క గిఫ్ట్ డీడ్, **దక్షిణం:** మెండ అప్పారావు గారి వ్యవసాయ భూమి, **పడమర :** తంగుడు రమేష్ గారి వ్యవసాయ భూమి, **ఉత్తరం :** కొన్న రమణ బాబు గారి ఖాళీ స్థలం, హక్కుదారు యొక్క గిఫ్ట్ డీడ్.

ఐటెమ్ నెం.2: ఆంధ్రప్రదేశ్, శ్రీకాకుళం జిల్లా, సంతబొమ్మాళి మండలం, సంతబొమ్మాళి గ్రామం మరియు పంచాయితీ, సంతబొమ్మాళి రెవెన్యూ గ్రామం, ఆర్‌ఎస్.నెం.248-7ఎ & 248-8 లోని మొత్తం 334.40 చ॥గ॥లలో దక్షిణంవైపు 27.77 చ॥గ॥లు లేదా 23.21 చ॥మీ॥ల విస్తీర్ణంల స్థలం. **మొత్తం భౌతిక ఆస్తికి హద్దులు : కొలతలు: తూర్పు నుండి పడమర :** 25 అ॥లు లేదా 7.620 మీ॥లు, **ఉత్తరం నుండి దక్షిణం:** 10 అ॥లు లేదా 3.048 మీ॥లు.

పైన తెలిపిన కొలతలు మధ్య గల ఏరియా 27.77 చ॥గ॥లు లేదా 23.21 చ॥మీ॥ల ఖాళీ స్థలంగా ఉంది.

మొత్తం ఆస్తికి హద్దులు : కొలతలు: తూర్పు: 15 అ॥ల వెడల్పు కామన్ రోడ్డు, **దక్షిణం:** కొర్లపు రామారావు యొక్క జిరాయితీ వెట్ భూమి, పడమర : ససపల ప్రసాదు గారి జిరాయితీ వెట్ భూమి, **ఉత్తరం :** పందిరి వరలక్ష్మి గారి జిరాయితీ ఖాళీ స్థలం.

రిజిస్టర్డ్ సేల్ డీడ్ దాక్యుమెంట్ నెం.4339/2023, తేది:26.11.2023 ప్రకారం శ్రీ కొన్న రమణబాబు, తండ్రి: జగన్నాథం గారి పేరున కలదు.

తేది : 25-08-2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : నరసన్నపేట బ్యాంక్ ఆఫ్ బరోడా

'సంతకాలు పెట్టి వెళ్లిపోవడమేనా మీ పని'

పలాస ప్రభుత్వ సామాజికాసుపత్రిలో హాజరు రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శిరీష

పలాస, న్యూస్‌టుడే: వైద్యులు రోగులకు అందుబాటులో ఉండాలని, సంతకాలు పెట్టి వెళ్లిపోవడమేంటని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆగ్రహం వ్యక్తం చేశారు. పలాస ప్రభుత్వ సామాజికాసుపత్రిలో సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 వరకు వైద్యులు అందుబాటులో ఉండాలని, దీనిపై ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఉపాధ్యాయులు ఆసుపత్రికి వచ్చే సమయంలో వైద్యులు ఎందుకు లేరని ప్రశ్నించారు. ఇప్పటికే నాలుగుసార్లు వచ్చి హెచ్చరించినా మీలో మార్పు రాకపోతే ఎలా అని మండిపడ్డారు.

అమరావతి ఛాంపియన్‌షిప్ విజేతలకు అభినందన

పాతబస్టాండ్: ఇటీవల తిరుపతిలో జరిగిన అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లా బాక్సింగ్ క్రీడాకారులు ప్రతిభ చూపారు. 9 పతకాలు సాధించి జిల్లాకు చేరుకున్న వీరిని శ్రీకాకుళం నగరం కోడిరామ్మూర్తి క్రీడా మైదానంలో పలువురు అభినందించారు. బి.దుర్గాప్రసాద్, ఎ.రామ్‌చరణ్‌రెడ్డి, జె.సుధారాణి స్వర్ణాలు, టి.గణేష్, కె.జ్యోషికరాజ్ రజతాలు, పి.కృష్ణమోహన్, ఎస్.కార్తీక్, ఎన్.కౌశిక్, జి.శ్రీవిద్య కాంస్యాలు సాధించారు. అభినందన కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది గేదెల ఇందిరాప్రసాద్, డీఎస్‌డీవో ఎ.మహేష్‌బాబు, శిక్షకులు ఉమామహేశ్వరరావు, రాజీవ్ పాల్గొన్నారు.

పతకాలు అందుకున్న బాక్సర్లతో శిక్షకులు

బాడీబిల్డింగ్‌లో దుదిష్టికి రెండు పతకాలు

కవిటి, న్యూస్‌టుడే: కవిటి మండలం తిప్పనపుట్టుగ గ్రామానికి చెందిన దుదిష్టి మజ్జి బాడీబిల్డింగ్‌లో సత్తా చాటాడు. హైదరాబాద్‌లో రెండు రోజులపాటు జరిగిన ఐసీఎన్ నేషనల్ బాడీబిల్డింగ్ పోటీల్లో పురుషుల ఫిట్‌నెస్ స్ట్రీట్ మోడల్ 30 ఏళ్ల విభాగంలో బంగారు పతకంతోపాటు ఓవరాల్ టైటిల్ విజేతగా నిలిచాడు. ఈ మేరకు స్థానిక క్రీడాకారులు, క్రీడాభిమానులు అతనిని అభినందించారు. విశాఖకు చెందిన అంతర్జాతీయ బాడీబిల్డర్, శిక్షకుడు చక్రధర్ ఆధ్వర్యంలో దుదిష్టి తర్ఫీదు పొందుతున్నారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న సీఐ సన్యాసినాయుడు

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తరోడ్డు నాగావళి వంతెన వద్ద గంజాయి తరలిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు సీఐ సన్యాసినాయుడు, ఎస్సై బాలరాజు సోమవారం తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో వారు మాట్లాడుతూ.. వంతెన కింద గంజాయితో కొందరు సంచరిస్తున్నారనే సమాచారం మేరకు తనిఖీలు చేపట్టారన్నారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న అలికాన నవీన్‌కుమార్, చింతాడ దిలీప్‌ను అదుపులోకి తీసుకొని డిప్యూటీ తహసీల్దార్, వీఆర్వో సమక్షంలో 2.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిపై కేసు నమోదు చేసి స్థానిక జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ముందు హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించారని తెలిపారు.

EENADU Classifieds

FINANCIAL SERVICES

మా ప్రైవేట్‌ఫైనాన్స్‌ద్వారా తక్కువ వడ్డీకి పొలాలు స్థలాలు ఇళ్ల ప్లాట్లు ఫ్యాక్టరీస్ స్కూలు/ కాలేజీలు స్థిరాస్తులపై లోన్స్/ టేకోవర్‌లోన్స్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్ కలవు. (బ్యాంక్‌లోన్స్ ఉన్నా ఇవ్వబడును) నోబ్రోకర్/నోసిబిల్ వైజాగ్. 7075368585.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

PERSONAL CLASSIFIEDS

LOST

నేను ఇనపకుర్తి శోభారాణి గారి ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ నంబర్ AP30Y0680 కు సంబంధించిన ఫైనాన్స్ క్లియరెన్స్ లెటర్ / NOC పోయినది. ఈ పత్రం ఎవరికైనా లభించినట్లయితే 9848939734 నంబర్‌కు సమాచారం ఇవ్వగలరు.

JOBS

పైడి భీమవరం - వైజాగ్ -hydలో BSc & MSc కెమిస్ట్రీ, Mఫార్మసీ, Dph, Bph, డిప్లొమా, బీటెక్, ITI సూపర్‌వైజర్స్ జీ: 18K-25K. ✆ 88863 65167

ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, బ్యాంక్, రైల్వే ఇతర ప్రభుత్వ ఉద్యోగాల కొరకు ఉచిత శిక్షణ, ఉచిత హాస్టల్ ముందుగా ఎటువంటి ఫీజు లేదు. అర్హత: 10th- డిగ్రీ, క్రిష్టియన్ డిఫెన్స్ అకాడమి, వైజాగ్. Ph: 9121232329.

SECURITY GUARDS

వైజాగ్‌సిటీ, పైడిభీమవరం, తగరపువలసలో పనిచేయుటకు సెక్యూరిటీ స్టాఫ్, జీతం: 20,000/- to 30,000/- రూమ్, భోజనం కలదు. ✆ 6300071128.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం **ఈనాడు క్లాసిఫైడ్స్** 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

ఉద్దేశపూర్వకంగానే వైకాపా నేతలపై కేసులు

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఉద్దేశపూర్వకంగానే వైకాపా నేతలపై కేసులు పెడుతోందని మాజీమంత్రి ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. సోమవారం శ్రీకాకుళం నగరంలోని టౌన్‌హాల్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన వైకాపా జిల్లా కార్యాలయాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు కృష్ణదాస్ ప్రారంభించారు. అంతకు ముందు ఏడు రోడ్ల కూడలిలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ప్రాంతీయ సమన్వయకర్త ముత్యాలనాయుడు పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి టౌన్‌హాల్ వరకు ప్రదర్శన జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో ప్రసాదరావు మాట్లాడారు. విభేదాలు పక్కన పెట్టి గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. మత్స్యకారుల ఆహ్వానం మేరకు కుందువానిపేట వెళ్లినట్లు చెప్పారు. దీనిపై కేసు పెట్టడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, ఎమ్మెల్సీలు నర్తు రామారావు, విక్రాంత్ తదితరులు పాల్గొన్నారు.


వైకాపా కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు కృష్ణదాస్, చిత్రంలో మాజీ మంత్రులు ప్రసాదరావు, అప్పలరాజు

రైతేరాజు

ఎర్ర చెరకు విజయమిది

న్యూస్‌టుడే, జలుమూరు, సారవకోట

బెజ్జి గ్రామంలో పండిస్తున్న ఎర్ర చెరకు

సారవకోట మండలం బెజ్జి గ్రామానికి చెందిన రైతు పోలాకి కేశవరావు 4 ఎకరాల్లో ఎర్ర చెరకు పండిస్తూ.. ఆదర్శంగా నిలుస్తున్నారు. ఐదేళ్ల కిందట పలాస వద్ద జరిగిన జాతరలో వృథాగా పడి ఉన్న చెరకు చివర్లు తీసుకొచ్చి 10 సెంట్ల విస్తీర్ణంలో నాటాడు. వచ్చిన పంటను విత్తనాలుగా ఉపయోగించి విజయం సాధించాడు.

● దుక్కి చేయడం, నాటడం, ఎరువులు, నీటి తడులు, కలుపు నివారణ చర్యలు, చెరకు కొట్టడం, రవాణా ఇతర ఖర్చులు అన్ని కలిపి ఎకరాకు ఒక లక్ష వరకు పెట్టుబడి అవుతుంది. ఒక్కొక్క చెరకు గడ రూ.30 నుంచి రూ.40 వరకు పలుకుతుంది. ఏడాది పంట విక్రయిస్తే రూ.3 లక్షల వస్తుందని రైతు తెలిపారు. పెట్టుబడి మినహా రూ.2 లక్షల వరకు ఆదాయమన్నారు. ● పొలం దుక్కి చేసిన అనంతరం 150 గ్రాముల కార్బండైజమ్ పౌడర్ 300 లీటర్ల నీటిలో కలిపి అందులో విత్తనం పిలకలు 30 నిమిషాలు నానబెట్టాలి. దుక్కిలో 10 టన్నుల పశువుల ఎరువు, విత్తనం వేసే సమయంలో 75 కిలోల డీఏపీ వేయాలి. మొక్కకు మొక్కకు 60 నుంచి 90 సెంటీమీటర్ల దూరం పాటించాలి. 20 రోజుల తర్వాత రెండో ఎరువు కింద 70 కిలోల యూరియా, 50 కిలోల డీఏపీ, 90 రోజుల్లో 100 కిలోల యూరియా, 100 కిలోల పొటాష్ రెండు పర్యాయాలుగా వేయడంతోపాటు మట్టిని మొదళ్ల వద్ద వేయాలి. ● చెరకులో కాండం తొలుచు పురుగు ఆశిస్తుంది. నివారణకు కార్బరిల్ 3 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి ఎకరాకు 200 లీటర్ల నీటిని పిచికారీ చేయాలి. కనుపుల వద్ద పొలుచు పురుగు కనిపిస్తే మలాథియాన్ 2 మి.లీ ఒక లీటరుకు చొప్పున 200 లీటర్ల పంటకు కొట్టాలి. తెల్లదోమ నివారణకు డైమిథోయోట్ 1.7 మి.లీ ఒక లీటరు నీటికి కలిపి పంటకు వేయాలని వ్యవసాయశాఖ ఏడీఏ ఎల్.వి.మధు తెలిపారు.

'పంట దిగుబడి బాగుంది. ఆదాయం సంతృప్తికరంగా వస్తోంది. జాతరలు జరిగే ప్రాంతాలకు యంత్రాల సహాయంతో తరలించి విక్రయిస్తాం. తమతోపాటు మా గ్రామంలో మరి కొందరు రైతులు ముందుకొచ్చి పండిస్తున్నారు.' అని రైతు పోలాకి కేశవరావు తెలిపారు.

–న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

చేప పిల్లలు, రొయ్యల పెంపకంలో కొన్ని జాగ్రత్తలు పాటిస్తే మంచి దిగుబడులు సాధించొచ్చని ఆమదాలవలస కేవీకే శాస్త్రవేత్త **డాక్టర్ బాలకృష్ణ** అన్నారు. రైతులు చరవాణిలో అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

రొయ్యలు పెంచాలనుకుంటున్నాం

ప్రశ్న: చెరువుల్లో చేప పిల్లలు విడిచిపెట్టిన తరువాత 7 నుంచి 10 రోజుల్లో పిల్లల్లో మరణాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఏం చేయాలి–కె.సత్యం పెద్దకొల్లివలస

సమాధానం: పిల్లలను చెరువులో విడిచిపెట్టిన తరువాత పలు రకాల ఒత్తిడిల వల్ల వ్యాధులు బారిన పడి చనిపోతుంటాయి. వీటికి మేతలతో పాటు సి-విటమిన్ కగ్.. మేతకు 30 మిల్లీ గ్రాముల చొప్పున ఇస్తే చనిపోకుండా ఉంటాయి.

ప్రశ్న: రొయ్యల పెంచాలనుకుంటున్నాం. ఎకరా విస్తీర్ణంలో రొయ్యల సాంద్రత ఎంత వరకు ఉండాలి.? **-నోమేషు, సీతానగరం**

సమాధానం: వనామీ రకం రొయ్యలు ఎంపిక చేసుకుంటే మంచిది. యాజమాన్య పద్ధతులు, పెట్టుబడి పరిస్థితులకు అనుగుణంగా ఎకరాకు లక్ష నుంచి 2 లక్షల పిల్లల వరకు విడిచి పెట్టుకోవచ్చు.

ప్రశ్న: చేపల మొప్పల తెల్లగా పాలిపోయినట్లు కనిపిస్తున్నాయి. మేత తినడం లేదు. నివారణకు చర్యలు తెలపండి. **- ఎన్.శ్రీను, హిరమండలం**

సమాధానం: తెల్లగా కనిపిస్తున్నాయంటే వాటికి తాటాకు తెగులు (కాలుమ్నారిస్) సోకినట్లు గుర్తించాలి. నివారణకు వాటర్ శానిటైజేషన్‌తో పాటు పొటాషియం పెర్మాంగనేట్ ఎకరాకు అరకిలో లేదా 2 శాతం బ్రోమిన్ లేదా 50 శాతం బీకేసీ ద్రావణం లీటరు నీటికి వాడితే వ్యాధి నివారణ సాధ్యమే.

కాలి బాటలు.. అధిక దిగుబడులు

– న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

వ్యవసాయంలో మెలకువలు పాటించాలని కొత్తూరు వ్యవసాయశాఖ ఏడీ బొడ్డేపల్లి రాజగోపాలరావు తెలిపారు. అదనపు ఖర్చు అని భావించకుండా చేనులో(పంటలో) కాలిబాటలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్‌లో కాలిబాటలు వేసుకునేందుకు ఎకరానికి సుమారు రూ. 800 నుంచి 1,000 వరకు ఖర్చు అవుతుంది. బాట పక్కన దుబ్బులు నాలుగు, అయిదు పిలకలు అదనంగా వేయడంతో మూడు నుంచి నాలుగు బస్తాల ధాన్యం దిగుబడి పెరుగుతుంది.● ప్రతి రెండు మీటర్లకు ఒక అడుగు వెడల్పున గట్ల పక్క నుంచి ఒక అడుగు ఖాళీ ఉండేలా వరి నాట్లు వేసి కాలిబాటలు తీయాలి. ● వరి మొదళ్లకు గాలి, వెలుతురు బాగా తగిలి చీడపీడలు త్వరగా ఆశించవని తెలిపారు. బాటలకు ఇరువైపులా ఉన్న వరి కుదుర్లు అధికంగా దుబ్బులు కడతాయి. ● నిత్యం రైతులు బాటల వెంబడి నడుస్తూ పంటలో తెగుళ్ల గుర్తించేందుకు, కలుపు మొక్కలు తొలగింపునకు వీలవుతుంది. ఎరువులు సక్రమంగా చల్లుకోవచ్చు. తెగులు సోకిన చోట మందులు పిచికారీ చేయొచ్చని తర్వాత మిగిలిన చోట చేసుకునేందుకు కాలిబాటలు ఎంతగానో ఏడీ బొడ్డేపల్లి రాజగోపాలరావు వెల్లడించారు.

ఎల్‌నినో కాలం.. అప్రమత్తతే పాడికి రక్ష

జలుమూరు, న్యూస్‌టుడే: ఎల్‌నినో ప్రభావంతో ఎండల నుంచి ఉపశమనం దొరకడం లేదు. ఈ సమయంలో పాడి పశువులను కాపాడాల్సిన బాధ్యత పశుపోషకులపై ఉందని పశుసంవర్ధకశాఖ ఏడీ ఎం.లోకనాథం అన్నారు. పశువులను ఉదయం 10 గంటలకే పాకల్లో కట్టేయాలన్నారు. సాయంత్రం 4 తర్వాత మాత్రమే మేతకు బయటకు విడిచిపెట్టాలన్నారు. ఎప్పటికప్పుడు తాగునీరు అందించాలని. వేడికి జీర్ణ వ్యవస్థ పని కాస్త మందగిస్తుందని.. పచ్చిమేత, ఖనిజ లవణాలు, కాల్షియం వంటివి అందిస్తే పాల దిగుబడి తగ్గకుండా ఉంటుందన్నారు. అవకాశం ఉంటే రోజుకు ఒక సారి నీటితో కడిగితే మంచిది. నిర్లక్ష్యం వహిస్తే వ్యాధుల బారిన పడి పశువులు బలహీన పడతాయని ఏడీ సూచించారు.

ట్రాక్టర్‌ను ఢీకొన్న కంటైనర్.. వ్యక్తి దుర్మరణం

కొన్న నవీన్ (పాతచిత్రం)

కోటబొమ్మాళి, నరసన్నపేట, న్యూస్‌టుడే: ఉపాధి కోసం వెళ్లి రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన ఘటన జాతీయ రహదారిపై శ్రీకాకుళం- కోటబొమ్మాళి మార్గంలో అక్కయ్యవలస కూడలి సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నరసన్నపేట మండలం మడపాం పంచాయతీ బుచ్చిపేటకు చెందిన కొన్న నవీన్(34) ట్రాక్టరు నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. టెక్కలికి ఇసుక రవాణా చేసేందుకు సోమవారం ఉదయం బయలుదేరిన ఆయన్ను వెనక నుంచి వచ్చిన కంటైనర్ అతి వేగంగా ఢీకొనడంతో ఘటనా స్థలంలోనే దుర్మరణం చెందారు. ఈ ప్రమాదంతో కొంతసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని కోటబొమ్మాళి సామాజిక ఆసుపత్రికి తరలించారు. నవీన్‌కు భార్య అశ్విని, రెండేళ్ల కుమారుడు ధీరజ్, తల్లిదండ్రులు వెంకటాయమ్మ, ఈశ్వరరావు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సత్యనారాయణ పేర్కొన్నారు.

పొరుగు సేవల ఉద్యోగి ఆత్మహత్య

సంతోష్‌కుమార్

పలాస, కాశీబుగ్గ, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని న్యూకాలనీకి చెందిన కె.సంతోష్(31) పలాస విద్యుత్తు డీఈ కార్యాలయంలో పొరుగు సేవల పద్ధతిలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నారు. సోమవారం ఉదయం విధులకు వచ్చి 10 గంటల సమయంలో కార్యాలయ మేడపైకి వెళ్లారు. అక్కడే పని చేస్తున్న ఓ మహిళ కొద్దిసేపటికి కేకలు వేస్తూ కింద ఉన్న ఉద్యోగులకు చెప్పడంతో వెళ్లి చూసే సరికి మేడ పైన ఉండే సోలార్ ప్యానల్‌కు ఉరేసుకుని కనిపించారు. వెంటనే సిబ్బంది డీఈ వాహనంలోనే పలాస ప్రభుత్వ సామాజికాసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు. కార్యాలయం మేడపైన పడిపోయారని మొదట తోటి ఉద్యోగులంతా ఆసుపత్రి వైద్యులకు చెప్పారు. అనంతరం వైద్యులు, సిబ్బంది పరిశీలించి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు నిర్ధారించారు. బలవన్మరణానికి కారణాలు తెలియాల్సి ఉంది. ఒక్కగానొక్క కుమారుడి మరణ వార్త విని ఆసుపత్రికి చేరుకున్న తల్లి మణి, చెల్లి బిందు కన్నీరుమున్నీరుగా విలపించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని శ్రీకాకుళం తరలించారు. సంతోష్ తండ్రి అతని చిన్నతనంలోనే మృతి చెందారు. కాశీబుగ్గ ఎస్సై దుర్గాప్రసాద్ కేసు నమోదు చేశారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరి మృతి


కె.కాంతారావు

మందస, న్యూస్‌టుడే: మందస మండలం కొత్తపల్లి వంతెన వద్ద జాతీయ రహదారిపై స్కూటీ అదుపు తప్పి ఓ వ్యక్తి మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే పలాస మండలం బొడ్డపాడుకు చెందిన కొత్తపల్లి కాంతారావు (42) ఇచ్ఛాపురంలోని ఓ హోటల్‌లో వంట చేస్తుంటారు. ఈయన మూడు రోజులకోసారి ఇంటికి వెళ్లి వస్తుంటారు. ఈ క్రమంలోనే ఆదివారం సాయంత్రం పని ముగించుకుని స్కూటీపై ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో ప్రమాదానికి గురయ్యారు. తలకు బలంగా దెబ్బ తగలడంతో అపస్మారక స్థితికి చేరుకున్నారు. ఆ దారిలో వెళ్తున్న కొందరు చూసి మందస పోలీసులకు సమాచారమిచ్చారు. క్షతగాత్రుడికి హరిపురం సామాజిక ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి, టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. కాంతారావుకు భార్య వనిత, కుమారుడు అభి, కుమార్తె కావ్య ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణప్రసాద్ తెలిపారు.

బోటు బోల్తా.. మత్స్యకారుల క్షేమం

రూ.5.50 లక్షల వరకు ఆస్తినష్టం

అలల తీవ్రతకు బోల్తాపడిన ఇంజిన్ పడవ

గార, (బందరువానిపేట), న్యూస్‌టుడే: గార మండలం బందరువానిపేట సముద్ర తీరంలో సోమవారం బోటు బోల్తాపడింది. ఈ ఘటనలో ఇంజిన్, వలలు సముద్రంలో కొట్టుకుపోగా బోటు ముక్కలై పూర్తిగా పాడైంది. ఆరుగురు మత్స్యకారులు సురక్షితంగా ఒడ్డుకు చేరుకోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. రూ.5.50 లక్షల వరకు నష్టపోయినట్లు యజమాని పప్పు కంచియ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం సీడిపిల్లి హరి, పుక్కళ్ల సూర్యనారాయణ, సీడిపిల్లి దానయ్య, పప్పు రామారావు, మైలపల్లి చంటిబాబులతో కలిసి వేటకు బయలుదేరామని, అలల తీవ్రతకు బోటు బోల్తాపడి ముక్కలైందని చెప్పారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

కీచక ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళం గ్రామీణ మండల పరిధిలోని ఓ ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు చిన్నారులపై ఉపాధ్యాయుడు లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు రావడం కలకలం రేపింది. శనివారం జరిగిన ఈ విషయాన్ని చిన్నారులు తల్లిదండ్రులకు చెప్పడంతో సోమవారం పాఠశాలకు వచ్చిన గ్రామస్థులు ఉపాధ్యాయుడు చింతల రామారావుకు దేహశుద్ధి చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.వి.సురేష్ తెలిపారు.

(c) eenadu

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

మైదానమనుకోనేరు

చిత్రాన్ని చూసి ఇదేదో మైదానం అనుకుంటే మీరు పొరబడినట్లే. ఇచ్ఛాపురం మండలం పరిధి కొఠారి సమీప చెరువు ఇది. దీన్ని గుర్రపు డెక్క పూర్తిగా ఆక్రమించింది. దీంతో నీటి నిల్వ సామర్థ్యాన్ని కోల్పోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి సంతోష్‌కుమార్‌ను వివరణ కోరగా గుర్రపుడెక్క తొలగింపునకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

తెరపై ఈనాడు

పలాసలో.. ఎస్వీ మ్యాక్స్: విశ్వనాథ్ అండ్ సన్స్, హరిశంకర్: ఇరుముడి, భాస్కరరామ: టాక్సిక్, ఇచ్ఛాపురంలో.. పూర్ణ: టాక్సిక్, మణికంఠ ఎల్‌మ్యాక్స్: ఇరుముడి, సోంపేటలో.. ఎస్ఎస్‌మ్యాక్స్: టాక్సిక్, శివ: ఇరుముడి – న్యూస్‌టుడే, పలాస, కాశీబుగ్గ, ఇచ్ఛాపురం, సోంపేట

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 8008574279 9063144707

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

సమస్య : ఇచ్ఛాపురం పట్టణం ప్రశాంత్‌నగర్ సమీపంలో చెరువుకు వెళ్లే మార్గం దారుణంగా ఉంది. - **సత్యనారాయణ సాహు, ఇచ్ఛాపురం**
సమాధానం : నివాస ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదిస్తాం. అనుమతులు రాగానే చర్యలు తీసుకుంటాం. - **నల్లి రమేష్, పుర కమిషనర్, ఇచ్ఛాపురం** – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

? వీరభద్రాపురంలోని శివాలయం వీధికి ఇంటింటికీ కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా కావడం లేదు. - **స్థానికులు**
★ పరిశీలించి తాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటాం. - **రేవతీపతి, పంచాయతీ అభివృద్ధి అధికారి, అమలకుడియా**
– న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

మార్పు రాకుంటే చర్యలు తప్పవు

పలాస, న్యూస్‌టుడే: రోగులకు మెరుగైన సేవలు అందించటంతోపాటు సమయపాలనలో మార్పు రాకుంటే చర్యలు తప్పవని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష హెచ్చరించారు. పలాస ప్రభుత్వ సామాజికాసుపత్రిలో జిల్లా సమన్వయాధికారిణి కె.ఎన్.విజయలక్ష్మితో కలిసి సోమవారం మధ్యాహ్నం వైద్యులు, వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యులు సమయపాలన పాటించడం లేదని, ప్రతి కేసూ టెక్కలికి రిఫర్ చేస్తున్నారనే విమర్శలొస్తున్నాయని మండిపడ్డారు.

స్వచ్ఛందంగా ముందుకు రావాలి

పలాస, మందస: నేత్రదానానికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఎమ్మెల్యే శిరీష పిలుపునిచ్చారు. నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా పలాస ప్రభుత్వ సామాజికాసుపత్రి ఆవరణలో నేత్ర దానంపై అవగాహన కరపత్రాలు సోమవారం విడుదల చేశారు. నేత్రాలను దానం చేయడం ద్వారా ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపొచ్చన్నారు. జిల్లా సమన్వయాధికారిణి కె.ఎన్.విజయలక్ష్మి, నేత్రాధికారి వెంకటరమణ, సూపరింటెండెంట్ పి.పాపినాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాసరావు, అభివృద్ధి కమిటీ సభ్యులు రాంబాబు, డి.నర్సింహులు, తెదేపా నాయకుడు సూర్యనారాయణ పాల్గొన్నారు. ● మందస మండలం బహాడపల్లి ఉన్నత పాఠశాలలో కంటి వైద్యుడు వెంకటరమణ నేత్ర వైద్య శిబిరం నిర్వహించి 160 మంది విద్యార్థులకు పరీక్షలు చేశారు. 22 మందిని కళ్లద్దాల కోసం సిఫార్సు చేశారు.

సమస్యలు వెంటనే పరిష్కరించండి

పలాస: అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఎమ్మెల్యే శిరీష అన్నారు. పలాస తెదేపా కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి 36 వినతులు స్వీకరించారు. పింఛన్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్తు, రోడ్లు వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాసరావు, బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేశ్వరరావు, మాజీ కోఆప్షన్ సభ్యుడు కృష్ణమూర్తి, నరేంద్రబాబు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే శిరీష, జిల్లా సమన్వయాధికారిణి విజయలక్ష్మి

చివరి దశలో పనులు.. తీరనున్న కష్టాలు

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

ఇచ్ఛాపురం మండలంలోని శివారు సాగరతీర మత్స్య గ్రామాలైన డొంకూరు, పెద్దలక్ష్మీపురం, చిన్నలక్ష్మీపురం, శివకృష్ణాపురం వెళ్లేందుకు ఒక్కటే మార్గం. ఆయా గ్రామాల్లో సుమారు 4 వేల మంది జీవనం సాగిస్తున్నారు. వర్షాకాలం వస్తే ఆ గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు పూర్తిగా తెగిపోతాయి. రెండు, మూడు రోజులపాటు మౌలిక సదుపాయాలు లేక ఆ ప్రాంతానికే పరిమితమవ్వాల్సిన పరిస్థితి. ఎన్నికల్లో ఆ తీర ప్రాంతాల గోడు విన్న కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చి కాజ్‌వే, వంతెన పనులు ప్రారంభించింది. పనులు చురుగ్గా సాగి ప్రస్తుతం చివరి దశకు చేరాయి. మరో రెండు, మూడు నెలల్లో పూర్తి కానున్నాయి.

డొంకూరు సమీపంలో చురుగ్గా సాగుతున్న వంతెన పనులు

హామీతో నెరవేరిన కల

డొంకూరు, బూర్జపాడు మధ్యలో ఉన్న వంతెన, కాజ్‌వే పనులు చురుగ్గా సాగి చివరి దశకు చేరుతున్నాయి. నాలుగు మత్స్యకార ప్రధాన గ్రామాలతోపాటు మరో 14 గ్రామాల ప్రజలకు కష్టాలు తీరనున్నాయి. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ చొరవ, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీతో మత్స్య గ్రామాలకు కల నెరవేరనుంది. వంతెనకు సంబంధించి రూ.6.30 కోట్లు, కాజ్‌వే పనుల నిర్మాణానికి రూ.10.50 కోట్లు నిధులు రాగా గుత్తేదారు త్వరితగతిన పనులు చేయిస్తున్నారు. ఇటీవల వర్షాలు పడుతున్న నేపథ్యంలో పటిష్ఠ స్థితికి తీసుకొచ్చేలా ప్రణాళికలు రచించారు. మరి కొద్ది నెలల్లో పనులు పూర్తిచేసి ప్రభుత్వానికి అందిస్తామని పంచాయతీరాజ్ శాఖ ఈఈ తెలిపారు.

❖ 2018 అక్టోబరులో వచ్చిన తిత్లీ తుపానుకు కాజ్‌వే అంచులు ధ్వంసమయ్యాయి. అప్పటి ఎమ్మెల్యే బెందాళం అశోక్ వెంటనే స్పందించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఈ విషయాన్ని అప్పటి తెదేపా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో రూ.5 కోట్లు మంజూరయ్యాయి. గుత్తేదారులు ముందుకు రాకపోవడం, ప్రభుత్వం మారడంతో పనులు నిలిచిపోయాయి. వైకాపా అంచనాలు, ప్రతిపాదనల పేరిట ముందుకు సాగిందే తప్ప ఎలాంటి పరిష్కారం చూపలేదు. అలా ఏడేళ్లు గడిచిపోయాయి.

చర్యలు తీసుకుంటున్నాం..

డొంకూరు, బూర్జపాడు మధ్య ఉన్న వంతెన, కాజ్‌వే నిర్మాణ పనులు ప్రస్తుతం చురుగ్గా సాగుతున్నాయి. గుత్తేదారులు చేపడుతున్న పనులను దగ్గరుండి పరిశీలిస్తున్నాం. మరి కొద్ది నెలల్లో పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. – **నాగేశ్‌బాబు, ఈఈ, పంచాయతీరాజ్ శాఖ, ప్రాజెక్టుల విభాగం, శ్రీకాకుళం**

పలకను సరిచేశారు

స్పందనకు వందనం

ప్రమాదకరంగా మారిన కల్వర్టు పలకను యథాతథంగా అమర్చి ప్రమాద నివారణకు చర్యలు చేపట్టారు. ఇచ్ఛాపురం పట్టణం రైల్వేస్టేషన్ రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న కల్వర్టును సరిచేయాలని స్థానికులు 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా పురాధికారులకు నివేదించారు. దీనిపై కమిషనర్ నల్లి రమేష్, ఎంఎస్ఐ ఉపేంద్రకుమార్ స్పందించి సిబ్బందితో పరిష్కార చర్యలు చేపట్టారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

గొయ్యి తీసి గమ్మునున్నారు

సాబకోట పంచాయతీ సవరబాణాపురం గిరిజనులకు జల్‌జీవన్ పథకం అందని ద్రాక్షలా మారింది. గ్రామం వద్ద ట్యాంకు నిర్మాణానికి వేసవిలో గొయ్యి తవ్వారు. కాంక్రీటు పనుల కోసం సామగ్రి సమకూర్చారు. ఆ తరువాత పనులు ఆపేశారు. మూడు నెలలు గడిచినా పనులు చేపట్టకపోవడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్యాంకు పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ప్రసన్నకుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

తాగుతున్నారు.. చెత్త పడేస్తున్నారు

ఈదుపురం, కొఠారి గ్రామాలకు మధ్యలో ఉన్న మద్యం దుకాణం వద్ద ప్లాస్టిక్ గ్లాసులు, నీటి ప్యాకెట్లు ఇలా రోడ్డు పక్కన దర్శనమిస్తున్నాయి. మద్యం తాగి వ్యర్థాలు రోడ్డు పక్కన పడేయడంతో అటు వైపు రాకపోకలు సాగించే పాదచారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. దీనిపై ఎక్సైజ్ సీఐ దుర్గాప్రసాద్‌ను వివరణ కోరగా పరిశీలించి, చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

బోరు.. శిథిలమైన తీరు

గొల్లవీధి, బాసుదేవుపేట నడుమ చర్చి రోడ్డు కూడలిలో ఉన్న మంచినీటి బోరు తీరు ఇది. చప్టా పూర్తిగా ధ్వంసం కాగా, కాలువ గట్లు కూడా దెబ్బ తిన్నాయి. ఆ శిథిలాల మధ్య ఉన్న బోరు వద్దకు వెళ్లి నీరు పట్టుకునేందుకు మహిళలు ఇబ్బంది పడుతున్నారు. బోరు కూడా శిథిలమైందని, దాని పైభాగం కొత్తది వేయాలని స్థానికులు కోరుతున్నారు. పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పుర కమిషనర్ రమేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

సగం.. సగం పనులు

చిన్నమెళియాపుట్టుగ ప్రాథమిక పాఠశాలలో గతేడాది ఎస్ఎస్ఏ నిధులతో ప్రారంభించిన మరుగుదొడ్ల నిర్మాణ పనులు సగంలో నిలిచిపోయాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సమయంలో సమీపంలోని తోటల్లోకి వెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు. దీనిపై హెచ్ఎం కేశవ పురియాను వివరణ కోరగా ఉన్నతాధికారులకు సమాచారమిచ్చామని, నిధులు రాగానే పనులు పూర్తి చేస్తామని తెలిపారు.
– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

కాలువ కాదు కాలిబాటే

ఇటీవల కురిసిన వర్షానికి డొంకూరు సముద్ర తీరానికి వెళ్లే రహదారి పంట కాలువలా మారింది. దీంతో స్థానికులు తీరానికి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. అదే రహదారిలో మత్స్యకారులు నిత్యం వేటకు, మహిళలు వేకువజామున నీరు సేకరించడానికి ఊటబావుల వద్దకు వెళ్తుంటారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్ వద్ద ప్రస్తావించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.
– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

ఉపాధ్యాయుల బైక్ జాత

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇచ్ఛాపురం యూటీఎఫ్ ఉపాధ్యాయులు బైక్ జాతను నిర్వహించారు. ఇచ్ఛాపురం బస్టాండు వద్ద ఈ ప్రదర్శనను సమాఖ్య జిల్లా అధ్యక్షుడు లండ బాబూరావు ప్రారంభించారు. ప్రభుత్వ తక్షణమే స్పందించి తమ డిమాండ్‌ను ఆమోదించాలని కోరారు. లేదంటే ఉద్యమం ఉద్ధృతం చేస్తామన్నారు. పని ఒత్తిడితో ఇప్పటికే మానసికంగా ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులకు ఈ టెట్ విధానం మరింత క్షోభకు

గురిచేస్తోందన్నారు. ఈ ఉద్యమంలో భాగంగా 3న చలో విజయవాడ మహా ప్రదర్శన, 5న రాష్ట్ర రాజధానిలో నిరాహార దీక్షలు చేపడతామని బాబూరావు తెలిపారు. జిల్లా కార్యదర్శి మురళీప్రకాష్, ఇతర ప్రతినిధులు ఎన్.రవి, జానకిరావు, ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట యూటీఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

బాధిత కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలి

కవిటి గ్రామీణం, ఇచ్ఛాపురం, సోంపేట, న్యూస్‌టుడే: కవిటి మండలం పెద్దకర్రివానిపాలెంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన మత్స్యకారులకు నష్టపరిహారం అందించాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు కోరారు. ఈ మేరకు సోమవారం శ్రీకాకుళంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ❖ ఇచ్ఛాపురం నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి శ్రీకాకుళంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కలెక్టర్‌కు విన్నవించారు. ఇచ్ఛాపురం, కవిటి, సోంపేట డయాలసిస్ కేంద్రాల్లో అదనపు సిబ్బంది నియామకం, తాగునీటి సమస్య, ఎగువమార్గ వంతెన నిర్మాణం తదితర సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. ❖ సాగునీటి సమస్యతో ఖరీఫ్ సాగుకు అవకాశం లేని పరిస్థితి ఏర్పడటంతో సోంపేటను కరవు మండలంగా ప్రకటించి, రైతులను ఆదుకోవాలని కోరుతూ జడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మాజీ సర్పంచి జోగారావు, నాయకులు వెంకన్న, ఖగేశ్వరరావు పాల్గొని సోంపేట మండల సమస్యలను వివరించారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ రామారావు

నల్లబ్యాడ్జీలతో నిరసన

పలాస, న్యూస్‌టుడే: పలాస ప్రభుత్వ సామాజికాసుపత్రిలో స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బంది రాష్ట్ర ఐకాస పిలుపు మేరకు సోమవారం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కవిత, అశ్విని, శ్రీదేవి, స్వాతి, జ్యోతి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

సదరం స్లాట్ బుక్ అయ్యేలా చర్యలు

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: మామిడిపల్లికి చెందిన జుత్తు ప్రవల్లిక అనే బాలిక పుట్టుకతో దివ్యాంగురాలిగా ఉన్నారు. ప్రస్తుతం ఎటూ కదల్లేని, కనీసం కూర్చోలేని స్థితిలో ఉన్నారు. తనకి పింఛను కూడా రాకపోవడంతో గత నెల 25న 'ఆసరా కరవై.... అమ్మ గుండె బరువై' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పలాస డీడీవో సతీష్, ఎంపీడీవో వసంతకుమార్, పంచాయతీ అభివృద్ధి అధికారి రేవతీపతి స్పందించారు. వెంటనే ప్రవల్లిక ఇంటికి సంబంధిత సచివాలయ సిబ్బందిని పంపించి అన్ని వివరాలు తెలుసుకున్నారు. చేతి వేళ్లు, కళ్లు సహకరించకపోయినా, ప్రస్తుతం సదరం స్లాట్ బుకింగ్ లేకపోయినా ప్రత్యేకంగా స్లాట్ బుక్ అయ్యేలా చర్యలు తీసుకున్నారు. దివ్యాంగ ధ్రువీకరణ అంచనాకు మంగళవారం శ్రీకాకుళంలోని రిమ్స్ ఆసుపత్రిలో ప్రవల్లికను పరీక్షించనున్నారు.

తుది ఓటర్ల జాబితా ప్రచురణ.. కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కవిటి మండల పరిషత్తు కార్యాలయంలో తుది ఓటర్ల జాబితాలను శనివారం ఎంపీడీవో ఎల్.త్రినాథ్ ఆధ్వర్యంలో ప్రకటించారు. పంచాయతీల వారీగా జాబితాలను నోటీసు బోర్డులో పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబితాలో ఎలాంటి తప్పులున్నా తమను సంప్రదించాలని కోరారు. ఎంపీడీవో కార్యాలయ ఏవో శ్రీనివాస్ రెడ్డి, ఎంజీవో సుబ్బారెడ్డి, సీనియర్ సహాయకుడు శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

స్నేహపూర్వకంగా ఉండాలి

మందస, ఇచ్ఛాపురం, సోంపేట, కంచిలి, న్యూస్‌టుడే: గ్రామాల్లో అందరూ కలిసి మెలిసి స్నేహపూర్వకంగా ఉండాలని సీఐలు చిన్నంనాయుడు, తిరుపతిరావు, మంగరాజు, ఎస్సైలు ముకుందరావు, కృష్ణప్రసాద్, మోహిని, హరిబాబునాయుడు, పారినాయుడు కోరారు. రానున్న ఎన్నికల్లో శాంతి భద్రతల నియంత్రణలో భాగంగా రాష్ట్ర, జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మందస మండలం సువర్ణాపురంలో కాశీబుగ్గ గ్రామీణ సీఐ తిరుపతిరావు, పిడిమందసలో మందస ఎస్సై కృష్ణప్రసాద్ సోమవారం పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహించారు. ● ఇచ్ఛాపురం బెల్లుపడలో ఇచ్ఛాపురం సీఐ చిన్నంనాయుడు, పట్టణ ఎస్సై ముకుందరావు, సోంపేట సర్కిల్ సోంపేట, బారువ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని 8 గ్రామాల్లో ఎస్సైలు మోహిని, హరిబాబునాయుడు, సిబ్బంది పల్లెనిద్ర చేశారు. కంచిలి మండలం జలంత్రకోటలో సోంపేట సీఐ మంగరాజు, మఠంసరియాపల్లిలో కంచిలి ఎస్సై పారినాయుడు, ముండ్ల గ్రామంలో ఏఎస్సై రామారావు, పాత్రపడలో హెడ్‌కానిస్టేబుల్ రూప్‌కుమార్, బెల్లుపడలో హెడ్ కానిస్టేబుల్ వెంకటరావు పల్లెనిద్ర కార్యక్రమాలు చేపట్టారు. రానున్న ఎన్నికల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, శాంతి భద్రతల తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

మందస: సువర్ణాపురంలో గ్రామస్థులతో మాట్లాడుతున్న కాశీబుగ్గ గ్రామీణ సీఐ తిరుపతిరావు

రాష్ట్రస్థాయిలో పసిడి.. జాతీయ పోటీలకు ఎంపిక

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి యోగాసన పోటీల్లో పసిడి పతకాన్ని అందుకున్న శ్రీకాంత్ మహంతి అందరి మన్ననలు అందుకున్నారు. ఇచ్ఛాపురం పట్టణానికి చెందిన ఈ క్రీడాకారుడు విశాఖపట్నంలో శని, ఆదివారాల్లో జరిగిన 51వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ యోగా స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్-2026లో 30-35 వయో విభాగంలో పాల్గొని బంగారు పతకాన్ని దక్కించుకున్నారు. నిర్వాహకులు జ్ఞాపికతోపాటు ప్రశంసా పత్రాన్ని శ్రీకాంత్‌కు అందజేశారు. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించిన శ్రీకాంత్‌ను అఖిల భారత యోగా సాంస్కృతిక సంఘ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ అభినందిస్తూ నగదు ప్రోత్సాహం అందజేశారు.

శ్రీకాంత్‌ను అభినందిస్తున్న రామకృష్ణ

సత్తా చాటిన క్రీడాకారులకు అభినందన

పలాస క్రీడలు, ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి పోటీల్లో పతకం సాధించిన పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థిని బి.వెన్నెలను పాఠశాలలో సోమవారం అభినందించారు. ఇటీవల తిరుపతిలో జరిగిన అమరావతి ఛాంపియన్‌షిప్ రాష్ట్రపోటీలలో అండర్-17 విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన జిల్లా కబడ్డీ జట్టులో ఈమె సభ్యురాలు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి, వ్యాయామోపాధ్యాయులు శంకరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు. ● అమరావతి ఛాంపియన్‌షిప్స్-2026 రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 100 మీటర్ల పరుగు పందెంలో ఇచ్ఛాపురం కాదా లక్ష్మీకాంతమ్మ పుర బాలికోన్నత పాఠశాల విద్యార్థిని మఠం హారిక రజత పతకం సాధించిందని హెచ్ఎం శ్రీనివాసరావు, పీఈటీ లత తెలిపారు. ఈ మేరకు విద్యార్థినిని హెచ్ఎం, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ ప్రతినిధులు బత్తిన కృష్ణయ్య, చిన్ని తదితరులు అభినందించారు.

పలాస క్రీడలు: వెన్నెలను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఇచ్ఛాపురం: హారిక

అవగాహనతోనే స్వచ్ఛతకు శ్రీకారం

రీసైక్లింగ్‌పై అవగాహన కోసం ఏర్పాటు చేసిన ప్రచార బోర్డు

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురాన్ని చెత్త రహిత పురపాలక సంఘంగా తీర్చిదిద్దుదామని, దీనికి పుర ప్రజల సహకారం అవసరమని పురాధికారులు కోరుతున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్వచ్ఛ సంకల్ప అంశాలను కార్యాలయ గోడలతోపాటు పుర గ్రంథాలయం గోడలపై ఆకర్షణీయంగా ప్రచురించారు. తడి, పొడి, హానికరమైన చెత్తలను వేర్వేరుగా నిల్వ చేసి, పుర కార్మికులకు ఇవ్వాలని సూచిస్తూ చిత్రాలు వేసి ప్రచారం చేస్తున్నారు.

❖ ఒకసారి మాత్రమే వాడే కాగితపు కప్పులు, ప్లేట్లు తదితర వస్తువులు (సింగిల్ యూజ్) వస్తువులను పూర్తిగా నిషేధించాలని, పాలిథిన్ సంచులు వాడొద్దని, స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రత తదితర విషయాలను ఆకట్టుకునే చిత్రాలతో తెలియజేస్తున్నారు. కళాశాల, ఉన్నత పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆసుపత్రికి వెళ్లేవారు రాకపోకలు సాగిస్తున్న దారిలో వీటిని పెట్టడంతో అధికారుల జనచైతన్య లక్ష్యం నెరవేరుతోంది.

❖ పునరుత్పత్తి (రీ సైక్లింగ్)కు పనికొచ్చే వస్తువుల సేకరణ విభాగానికి సంబంధించిన ప్రచార బోర్డును కూడా ఇలానే నెలకొల్పారు. గ్రంథాలయ ప్రాంగణంలోనే పుర పారిశుద్ధ్య విభాగం ఉంది. అక్కడ పనికిరాని అట్టలు, సంచులు, కాగితాలు, పుస్తకాలు, చెప్పులు, దుస్తులు తదితర వస్తువులు ఇస్తే, వాటిని రీ సైక్లింగ్‌కు పంపిస్తామని పుర కమిషనర్ నల్లి రమేష్ తెలిపారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు ఈ కేంద్రం పని చేస్తుందని పేర్కొన్నారు.

జనచైతన్యం కోసం గ్రంథాలయ గోడపై ప్రచురించిన చిత్రాలు

హైవే సిగ్నల్ లారీని ఢీకొని ఒకరికి గాయాలు

పలాస, కాశీబుగ్గ: పలాస జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. మకరజోలకు చెందిన మాధవరావు శ్రీకాకుళం నుంచి మందస వైపు ద్విచక్ర వాహనంపై వస్తూ పలాస మొగిలిపాడు సమీపంలో హైవే సిగ్నల్ లారీని సోమవారం ఉదయం ఢీకొట్టారు. దీంతో ఆయన పక్కనే ఉన్న ఖాళీ ప్రదేశంలో పడిపోవడంతో 1033 వాహనంలో పలాస ప్రభుత్వ సామాజికాసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం టెక్కలికి రిఫర్ చేయడంతో 108 వాహనంలో అక్కడికి తీసుకెళ్లారు.

నాటుసారా రవాణా, అమ్మకాలపై దాడులు

కంచిలి, న్యూస్‌టుడే: కాకర్లపుట్టుగ, శ్రీరాంపురం గ్రామాల్లో సోంపేట ఎక్సైజ్ సీఐ జీవీ రమణ ఆధ్వర్యంలో నాటుసారా రవాణా, అమ్మకాలపై సోమవారం దాడులు చేపట్టారు. కాకర్లపుట్టుగకు చెందిన కాకర్ల దానయ్య వద్ద నుంచి 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. అతనిని సోంపేట కోర్టులో హాజరు పరచగా 14 రోజులపాటు రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు. దానయ్యకు నాటుసారా సరఫరా చేసిన శ్రీరాంపురానికి చెందిన లండ నవీన్ పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఒడిశా ప్రాంతాల నుంచి అక్రమంగా నాటుసారా సరఫరా అవుతోందని, దీనిపై ప్రత్యేక నిఘా పెట్టామని సీఐ రమణ తెలిపారు. ఎస్సై ప్రసాద్, సిబ్బంది కృష్ణమూర్తి, ఉమాపతి, మార్కారావు తదితరులు పాల్గొన్నారు.

ఒరిగిన బస్సు... తప్పిన ముప్పు

కుంబరినౌగాం నుంచి పలాస వెళ్లే ఆర్టీసీ బస్సు తిరుగు ప్రయాణంలో వస్తుండగా సోమవారం మధ్యాహ్నం సాగరనౌగాం వద్ద ఓ వాహనాన్ని తప్పించే క్రమంలో మట్టిలో కూరుకుపోయి పక్కకు ఒరిగిపోయింది. అందులో ప్రయాణిస్తున్న వారు భయాందోళనకు గురయ్యారు. బస్సు ప్రారంభ ప్రాంతానికి దగ్గరగా ఉండటంతోపాటు తక్కువ మంది ప్రయాణికులే అందులో ఉన్నారు. దీంతో ప్రమాదం తీవ్రత తగ్గిందని, అంతా సురక్షితంగా బయట పడ్డారని స్థానికులు తెలిపారు. అనంతరం బస్సును బయటకు తీశారు. - న్యూస్‌టుడే, కంచిలి

కుట్టుమిషన్ అందజేత.. సోంపేట, ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: సోంపేట సీతారాంపేటకు చెందిన వితంతు మహిళ సింహాచలం నారాయణమ్మ చెరువు గట్టుపై చిన్నషెడ్డు వేసుకొని జీవిస్తున్నారు. సామాజిక పింఛను కూడా అందకపోవడంతో ఇబ్బంది పడుతున్న ఆమెకు మేమున్నాం పూర్వవిద్యార్థుల సంఘ ప్రతినిధులు రూ.7వేలు విలువైన కుట్టుమిషన్ అందజేశారు. అధ్యక్ష, కార్యదర్శులు మాధవరావు, వాసుదేవ పాణిగ్రహి, నాగరాజు, జానకిరావు, సతీష్, తిరుపతిరావు పాల్గొన్నారు. ● ఇచ్ఛాపురం మండలం తేలుకుంచికి చెందిన లక్ష్మీ బాడిత్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో పిల్లలు రోడ్డున పడ్డారు. విషయం తెలుసుకున్న ఇచ్ఛాపురం పట్టణానికి చెందిన లావణ్య చిన్నారులకు రూ.3,500 నగదులోపాటు నిత్యావసర సరకులు అందించారు.

బోరు పనులకు భూమిపూజ.. వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: గరుడభద్ర మూడు రహదారుల కూడలిలోని జీడితోటల సమీపంలో ఏర్పాటు చేస్తున్న విద్యుత్తు బోరు పనులకు సోమవారం స్థానిక కూటమి నాయకులు భూమిపూజ చేశారు. ఉద్యాన పంటల సాగుకు అవస్థలు పడుతున్నామని రైతులు విన్నవించడంతో పలాస ఎమ్మెల్యే శిరీష బోరు నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఆదినారాయణ, శాంతారావు, గణపతి, మోహనరావు, నారాయణ, సోమయ్య, శేషగిరి పాల్గొన్నారు.

ఇండియన్ ఆయిల్ డే శుభాకాంక్షలు (01-09-2026)
IndianOil
మా ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇండియన్ ఆయిల్ డే శుభాకాంక్షలు
శ్రీ వెంకట జ్యోతి ఫిల్లింగ్ స్టేషన్
పలాస, సెల్: 9989777567 ప్రొ॥ కొంచాడ వెంకటరామకృష్ణ

హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
మంచితనం, మంచి వ్యక్తిత్వం కల్గిన మృదుస్వభావి సేవాతత్పరులు, సమాజంలో మంచి గౌరవ ప్రతిష్ఠలు సంపాదించి, కళింగ కోమటి సంక్షేమ సంఘం అభివృద్ధికై అహర్నిశలు శ్రమిస్తున్న మార్గదర్శకులు గౌ॥ శ్రీ బోయిని గోవిందరాజులు గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
గౌ॥ శ్రీ బోయిని గోవిందరాజులు గారు
ప్రొ॥ శ్రీ క్రిష్ణమూర్తి మోడరన్ రైస్‌మిల్
ఛైర్మన్: AP రాష్ట్ర కళింగ వైశ్య సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్
సానా షణ్ముఖరావు — అధ్యక్షులు: శ్రీకాకుళం జిల్లా కళింగ కోమటి సంఘం (వైశ్య), ప్రధాన కార్యదర్శి: శ్రీకాకుళం జిల్లా రేషన్ డీలర్స్, సోంపేట
పూన సంతోష్‌కుమార్ — రాష్ట్ర కళింగ కోమటి కార్పోరేషన్, డైరెకర్
శాసనపురి ప్రదీప్‌కుమార్ — కళింగ వైశ్యసంఘం ప్రెసిడెంట్, ఇచ్ఛాపురం

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

అడిగేదెవరు.. ఆక్రమణను ఆపేదెవరు

పోలాకి పంచాయతీ గంటపేట గ్రామ పరిధిలో సుమారు 170 ఎకరాలకు సాగునీరందించే సింగినాథం ఛానల్ ఆక్రమణలకు గురవుతోంది. మూడున్నర ఎకరాల మేర ఉన్న ఛానల్ ఇప్పటికే సగానికి పైగా కనుమరుగైంది. అందులో పలువురు దేవాలయాలను నిర్మిస్తున్నారని, దీనిపై పలుమార్లు అధికారులకు తెలియజేసినా పట్టించుకోలేదని గ్రామస్థులు చెబుతున్నారు. ఈ విషయమై వంశధార ఏఈ శ్యామలరావు వద్ద ప్రస్తావించగా విచారించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పోలాకి

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటు ంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: ఎల్ఎన్‌పేట మండలం కుసుమలపాడులో మెగా రక్షిత మంచినీటి పథకం నిర్మించారు. ఇప్పటి వరకు ట్యాంకులో నీరు నిల్వ చేయకపోవడంతో తాగునీటికి ఇబ్బంది పడుతున్నాం. - **కేశవరావు స్థానికుడు**

❖ కరకవలస వద్ద ప్రత్యేక పంపు షెడ్డు నిర్మాణం జరుగుతుంది. విద్యుత్తు సౌకర్యం కల్పించిన వెంటనే తాగునీటిని సరఫరా చేస్తాం. - **బి.రాజేశ్వరి, ఏఈ, గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం, ఎల్ఎన్‌పేట**

– న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

నరసన్నపేట గ్రామీణం: ఉర్లాం విద్యుత్తు ఉప కేంద్రంలోని చోడవరం 11కేవీ ఫీడర్‌లో నిర్వహణ పనుల నిమిత్తం మంగళవారం సరఫరా నిలిపివేస్తున్నామని ఈఈ నర్సింహకుమార్ తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

ఇజ్జువరంలో మంత్రి పర్యటన

సంతబొమ్మాళి: సంతబొమ్మాళి మండలం ఇజ్జువరంలో మంగళవారం రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెదేపా నాయకుడు రెడ్డి అప్పన్న ఓ ప్రకటనలో తెలిపారు. నాయకులు హాజరుకావాలని కోరారు.

నిధుల కేటాయింపుపై హర్షం

సంతబొమ్మాళి: డోలా-పోలాకి-నౌపడ (డీపీఎన్) రోడ్డుకు రూ.55.70 కోట్లు మంజూరు కావడంతో రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడికి తెదేపా సీనియర్ నాయకుడు వాడరేవు కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు. నౌపడ పంచాయతీకి తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఓ ప్రకటనలో కోరారు.

ఎస్సీ జాబితాలో చేర్చాలి

ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి): రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి రిజర్వేషన్లు కల్పించాలని జిల్లా రజక సంఘ అధ్యక్షుడు నౌపడ రామారావు కోరారు. ఈ మేరకు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. నాయకులు పాల్గొన్నారు.

సూచనలు పాటించండి అప్రమత్తంగా ఉండండి

'ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్' ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సులు

పాతపట్నం: మాట్లాడుతున్న సీఐ వెంకట్రావు. చిత్రంలో విద్యార్థులు, అధ్యాపకులు

టెక్కలిలో మాట్లాడుతున్న సీఐ విజయ్‌కుమార్

సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వినియోగం, రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని వక్తలు పేర్కొన్నారు. సోమవారం పాతపట్నం, టెక్కలిలో 'ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్' ఆధ్వర్యంలో వివిధ అంశాలపై అవగాహన సదస్సులు జరిగాయి. పోలీసుల సూచనలు పాటించి అన్ని విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు వివరించారు. – న్యూస్‌టుడే, పాతపట్నం, టెక్కలి పట్టణం

మత్తు పదార్థాలతో జీవితం చిత్తు..

మత్తు పదార్థాల వినియోగించినా, రవాణా చేసినా జీవితం కష్టాలమయం అవుతుందని పాతపట్నం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.వెంకట్రావు అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ కె.చక్రపతి అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో సీఐ మాట్లాడారు. గంజాయి, మద్యం ఇతర మత్తు పదార్థాలు వినియోగించే యువత, విద్యార్థులు తీవ్రమైన అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతోపాటు కుటుంబానికి దూరమవుతారన్నారు. ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు పొందే సమయంలో తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందని వివరించారు. ఈ సందర్భంగా పలువురి సందేహాలను నివృత్తి చేశారు.

పోలీసులను సంప్రదించండి

సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతోపాటు నేరాలు సైతం అదే రీతిలో పెరుగుతున్నాయని సీఐ వెంకట్రావు పేర్కొన్నారు. కేవలం దాన్ని ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, విద్యా ప్రగతి కోసమై సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు, బాలికలు అత్యవసర సమయాల్లో పోలీసులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొని పలు అంశాలను వివరించారు.

వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దు

మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, ప్రజల అవసరాలు, ఆశలు, భయాలను ఆసరాగా చేసుకుని కొత్త పద్ధతుల్లో నేరగాళ్లు వల వేస్తున్నారని, వీటిపై అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని టెక్కలి సీఐ అంబటి విజయ్‌కుమార్ సూచించారు. స్థానిక విశ్వజ్యోతి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లాలో జరుగుతున్న సంఘటలను ఉదాహరణలుగా వివరిస్తూ వారిని చైతన్యపరిచారు. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు. మోసపోయిన బాధితులు వెంటనే 1930కు సమాచారం ఇవ్వాలన్నారు.

ప్రమాదం చెప్పిరాదు..

పరీక్ష తప్పితే మరో అవకాశం ఉంటుందని, రోడ్డుప్రమాదానికి గురైతే ఇంకో అవకాశం ఉండదన్న విషయాన్ని విద్యార్థులు గమనించాలని సీఐ విజయ్ కుమార్ అన్నారు. శిరస్త్రాణం ధరించకపోవడంతోనే అత్యధికంగా ప్రమాదాల్లో మరణాలు పెరుగుతున్నాయన్నారు. మైనర్లు వాహనం నడపొద్దని, మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే ఉపేక్షించమని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పినకాన జోగారావు, కరస్పాండెంట్ స్టాలిన్ బాబు, ఎస్వీఆర్‌కే కళాశాల డైరెక్టర్ కె.శ్రీను, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన.. పాతపట్నం: పాతపట్నంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆల్ ఆంధ్ర రహదారికి ఆనుకుని ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. నీలమణిదుర్గ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కొత్తపల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

కళావేదిక ప్రారంభం.. నరసన్నపేట: బొరిగివలస జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో వ్యాపారులు సూరపు భీమారావు, వైశ్యరాజు కృష్ణంరాజు రూ.1.3 లక్షలతో నిర్మించిన కళా వేదికను రాష్ట్ర పొందర కార్పొరేషన్ అధ్యక్షుడు దామోదర నర్సింహులు ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయురాలు సింహాద్రి నీరజ పాల్గొన్నారు.

అర్హులకే ఇళ్ల పట్టాలు : మంత్రి

కోటబొమ్మాళి: మహిళకు పట్టా అందజేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: అర్హులైన వారిని గుర్తించి ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం అమలు చేస్తామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఈ మేరకు ఆర్డీవో, తహసీల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం కొత్తమ్మతల్లి ఆవరణలో టెక్కలి నియోజకవర్గానికి చెందిన పలువురు పేదలకు మంత్రి పట్టాలు అందించారు. టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, తహసీల్దార్లు చింతలపూడి ప్రసాదరావు, రాంబాబు, ఎంపీడీవో కిల్లారి నారాయణరావు పాల్గొన్నారు. వసతి గృహాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ❖ తొలుసూరుపల్లి పంచాయతీ జయకృష్ణాపురం గ్రామంలో శ్మశానవాటికకు రహదారి నిర్మాణం కోసం స్వచ్ఛందంగా భూములిచ్చిన రైతులు కణితి మల్లేసు, పేడాడ లచ్చయ్యలను మంత్రి నిమ్మాడలో సన్మానించారు. భాజపా నాయకులు పాల్గొన్నారు.

కుండీ నిండింది.. దుర్వాసన వ్యాపిస్తోంది

ఎల్ఎన్‌పేట మండలం చింతలబడవంజలో చెత్త సేకరణ జరగకపోవడంతో వీధులు అపరిశుభ్రంగా మారాయి. గ్రామ ముఖద్వారం వద్ద ఏర్పాటు చేసిన కుండీలు చెత్తతో నిండిపోయాయని, దుర్వాసన, దోమల మోతతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ విషయాన్ని డిప్యూటీ ఎంపీడీవో గోవిందరావు వద్ద ప్రస్తావించగా చర్యలు తీసుకుంటామన్నారు.– న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

వృథా.. పట్టని వ్యథ

కొత్తూరు మండలం కుంటిభద్ర కాలనీలోని గతంలో రూ.5 లక్షలతో నిర్మించిన తాగునీటి ట్యాంకు నుంచి నీరు వృథాగా పోతోంది. కొన్ని రోజులుగా ట్యాంకు నిర్వహణను పట్టించుకోకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని గ్రామస్థులు వాపోతున్నారు. ఈ సమస్యపై గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ సాగర్ మాట్లాడుతూ చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూసటుడే, కొత్తూరు

నెల రోజులుగా అంధకారమే



సారవకోటలోని పీఏసీఎస్ కార్యాలయం ఉండే వీధి రోడ్డులో రెండు విద్యుత్తు దీపాలు వెలగక చీకట్లో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు పేర్కొంటున్నారు. విష సర్పాల బెడద అధికంగా ఉందని, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. సిబ్బందిని పంపించి దీపాలు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తానని పంచాయతీ కార్యదర్శి లక్ష్మి తెలిపారు. – న్యూస్‌టుడే, సారవకోట









క్రీడాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి

టెక్కలి పట్టణం : క్రీడాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని భాజపా నేతలు కోరారు. జనతావారధి కార్యక్రమంలో భాగంగా స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం, పంచాయతీ కార్యాలయాల్లో వేర్వేరు సమస్యలపై వినతులు అందించారు.

ఉపాధ్యాయుడికి ప్రశంసాపత్రం

టెక్కలి పట్టణం: నర్సింగపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించే స్తంభం ఏర్పాటుకు అవసరమైన సామగ్రి కోసం రూ.10 వేల విరాళం అందించిన ఉపాధ్యాయుడు రోణంకి విజయ్‌కుమార్‌ను రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ అభినందించింది. మంత్రి లోకేశ్ సంతకం ఉన్న ప్రశంసాపత్రాన్ని అందజేసింది.

ఆర్థిక సాయం అందజేత

టెక్కలి పట్టణం: నాయుడుపేట గ్రామానికి చెందిన నాని అనే యువకుడికి ఉద్దానం అభ్యుదయ సేవాసమితి రూ.10 వేల ఆర్థికసాయాన్ని అందజేసింది. ఇటీవల ఓ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నారన్న విషయం తెలుసుకుని సాయం చేస్తున్నట్లు సమితి వ్యవస్థాపకుడు తామాడ లక్ష్మణరావు తెలిపారు.

అవీ.. ఇవీ.. అన్నీ

ఆకట్టుకున్న ఎగ్జిబిషన్..

హిరమండలం: సుభలయ మండల పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు సోషల్ సైన్సు ఎగ్జిబిషన్ నిర్వహించారు. విద్యార్థులు సౌరకుటుంబం, సూర్య, చంద్ర గ్రహణాలు, ఈవీఎం వాడకం, రుతుపవనాలు, చంద్రకళలు, పురాతన నాణేల నమూనాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

గట్కా విజేతలకు అభినందన

నరసన్నపేట: స్థానిక పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 13 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి గట్కా పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిని హెచ్ఎం. రూపవతి, పీడీలు రమణ, గణపతి అభినందించారు.

రూ.3.5 లక్షలతో చెరువు అభివృద్ధి

నరసన్నపేట: స్థానిక గోరువాని చెరువును అభివృద్ధి చేస్తామని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బగ్గు అర్చన అన్నారు. రూ.3.5 లక్షల పంచాయతీ నిధులతో జరుగుతున్న పనులను ఆమె పరిశీలించారు. నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్నికలు జరగాలి

పోలాకి, మెళియాపుట్టి, న్యూస్‌టుడే: ప్రశాంత వాతావరణంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేలా అంతా సహకరించాలని నరసన్నపేట సీఐ ఎం.శ్రీనివాసరావు కోరారు. పోలాకి మండలం వనవిష్ణుపురంలో 'పల్లె నిద్ర' కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ❖ మెళియాపుట్టి మండలం పెద్దపద్మాపురంలో పాతపట్నం సీఐ కె.వెంకట్రావు పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

నరసన్నపేట, న్యూస్‌టుడే: జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కారం చేసుకోవాలని నరసన్నపేట జూనియర్ సివిల్ జడ్జి ఎస్.వాణి సూచించారు. స్థానిక ఉప కారాగారాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్‌జైలు సూపరింటెండెంట్ వినయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తూరు: బీవీఆర్ ప్రసాదరావు దంపతులను సత్కరిస్తున్న జడ్పీ సీఈవో తదితరులు

మెళియాపుట్టి: బడే పాపారావు ఉద్యోగ విరమణ కార్యక్రమంలో మాట్లాడుతున్న వెంకట్రామన్

కష్టపడి పనిచేసిన వారికే గుర్తింపు

కొత్తూరు, మెళియాపుట్టి, పోలాకి, సారవకోట, న్యూస్‌టుడే: కష్టపడి పనిచేసిన ఉద్యోగికే సమాజంలో గుర్తింపు లభిస్తుందని జడ్పీ సీఈవో ఆర్.వెంకట్రామన్ అన్నారు. కొత్తూరులో ఎంపీడీవోగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన బీవీఆర్ ప్రసాదరావు(రాంబాబు) సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. ❖ మెళియాపుట్టి తహసీల్దార్ బడే పాపారావు రెవెన్యూ శాఖలో సేవలు అందించి ప్రజల మన్ననలు పొందారని వెంకట్రామన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించారు. ❖ పోలాకి ఎంపీడీవోగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన జీవీ రవికుమార్‌ను పరిషత్ ఉద్యోగులు సన్మానించారు. ❖ సారవకోట ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన రఘుపాత్రుని రామకృష్ణారావును డిప్యూటీ డీఈవో విలియం, ఎంఈవోలు తదితరులు సత్కరించారు.

జడ్పీ అధ్యక్ష పదవిని తూర్పు కాపులకు కేటాయించాలి

కొత్తూరు, న్యూస్‌టుడే: జడ్పీ ఎన్నికల్లో అధ్యక్ష పదవిని తూర్పు కాపులకు కేటాయించాలని ఆ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక గోగుల వాణిజ్య సముదాయం ఆవరణలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఏఎంసీ మాజీ అధ్యక్షుడు గోగుల వరప్రసాద్ నాయుడు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు సీహెచ్ జోగినాయుడు పాల్గొని మాట్లాడారు.

యువకుడి మృతదేహం తరలింపు

సంతబొమ్మాళి : పోలాండ్‌లో గత నెల 17న సంతబొమ్మాళి మండలం కాపుగోదాయవలస(కేజీవలస)కు చెందిన బత్సల రాంబాబు మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం ఉదయం ఆయన మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. కుటుంబ సభ్యుల సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించారు.

ప్రమాదంలో వృద్ధుడికి తీవ్ర గాయాలు

కోటబొమ్మాళి: జాతీయ రహదారిపై కోటబొమ్మాళి- టెక్కలి మార్గంలో ద్విచక్రవాహనంపై వెళ్తున్న మంచాలపేటకు చెందిన ఎం.కృష్ణమూర్తిని వెనక నుంచి వస్తున్న మరో ద్విచక్రవాహనదారుడు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన ఇద్దరిని ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలి

పాతపట్నం: న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలని పలువురు కోరారు. పాతపట్నం జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ సభ్యులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

సాంకేతికతను అందిపుచ్చుకోండి

ఉన్నత అవకాశాలు దక్కించుకోవాలంటే సాంకేతికతను అందిపుచ్చుకోవాలని టీసీఎస్ ప్రెసిడెంట్ వి.రాజన్న అన్నారు. సోమవారం టెక్కలి సమీపంలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల రజతోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులతో మాట్లాడారు. ఛైర్మన్ కె.సోమేశ్వరరావు, కార్యదర్శి ఎల్ఎల్ నాయుడు, కోశాధికారి నాగరాజు, డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ ఏఎస్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, టెక్కలి

శివాలయానికి స్థలం వితరణ

బిట్-1 పంచాయతీలో కొత్తగా శివాలయం నిర్మాణానికి నాలుగు సెంట్ల స్థలాన్ని చింతాడ సూర్యనారాయణ, యశోద దంపతులు వితరణ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఆలయాన్ని కోర్టు ఆదేశాల మేరకు ఇటీవల తొలగించిన విషయం విదితమే. కొత్తగా నిర్మాణం చేసేందుకు స్థలాన్ని దేవాలయం పేరిట రాసి, ఆ దస్త్రాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు.

– న్యూస్‌టుడే, కొత్తూరు

(c) eenadu

శ్రీకాకుళం

• శ్రీకాకుళం • ఆమదాలవలస • ఎచ్చెర్ల

ఆదిత్యుని నిత్యాన్నదానానికి విరాళం

దాతలకు స్వామి చిత్రపటం అందజేస్తున్న ఆలయ సిబ్బంది

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: అరసవల్లి సూర్యనారాయణ స్వామి నిత్యాన్నదానానికి నగరానికి చెందిన పొట్నూరు శ్రీనివాసరావు, జయప్రియ దంపతులు, వారి కుమారులు బ్రిజేష్ సాయికృష్ణ, లోచన్ శ్రీవాత్సవ్ రూ.1,00,116 అందజేశారు. ఆలయ పర్యవేక్షకుడు వెంకటేశ్వరరావు విరాళం అందించిన దంపతులను జ్ఞాపికతో అభినందించారు.

తెరపై ఈనాడు

● **మారుతి:** పంజా ● **సరస్వతి:** ఇరుముడి ● **కీర్తన:** హాయ్, చిరంజీవి ● **కీర్తిక:** హుషారు పిట్టలు ● **సూర్యమహల్:** విశ్వనాథ్ అండ్ సన్స్ ● **ఎస్‌వీసీ (రామలక్ష్మణ):** పంజా, టాక్సిక్ ● **చంద్రమహల్(సన్‌మ్యాక్స్):** డీసీ

– న్యూస్‌టుడే, పాతబస్టాండ్

ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలి

కలెక్టరేట్(శ్రీకాకుళం), జి.సిగడాం: ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చావలి శ్రీనివాస్, పి.తిరుమలరావు ఓ ప్రకటనలో డిమాండు చేశారు. సెప్టెంబరు 3న మంగళగిరి విద్యాభవన్ ఎదుట నిర్వహించే మహాధర్నాకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ● జి.సిగడాం మండల కేంద్రంలో చావాలి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించకుంటే పోరాటం తప్పదని హెచ్చరించారు.

నేపాల్ విపత్తు బాధితులకు సాయం చేద్దాం

సహాయ నిధి ప్రచార ప్రతులను విడుదల చేస్తున్న ట్రాఫిక్ సీఐ రామారావు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: ప్రకృతి విపత్తుతో అల్లాడుతున్న నేపాల్ బాధితులను ఆదుకుందామని శ్రీకాకుళం లయన్స్ క్లబ్ సెంట్రల్ అధ్యక్షుడు నటుకుల మోహన్ పిలుపునిచ్చారు. నగరంలోని బాపూజీ కళామందిర్‌లో సోమవారం ప్రచార ప్రతులను ట్రాఫిక్ సీఐ రామారావు, క్లబ్ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. విపత్తు సహాయ నిధి సేకరించి జిల్లాలోని ప్రముఖులు, ఉన్నతాధికారుల ద్వారా బాధితులకు చేర్చి అవసరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సభ్యులు పోకతోట సింహాచలం, తంగి స్వాతి, మణిశర్మ, సౌజన్యలు పాల్గొన్నారు.

రమ్యతిరుమలలో తిరువీధి ఉత్సవం

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని అరసవల్లి రహదారిలో రమ్యతిరుమలలో సోమవారం ఉదయం కరి వేణుమాధవాచార్యులు ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామికి సుప్రభాత సేవ, అర్చన, అలంకరణ పూజలు జరిగాయి. సాయంత్రం సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, మేళతాళాలు, గోవిందనామాల సంకీర్తనలతో తిరువీధి మహోత్సవం నిర్వహించారు.

భవనాలకు బీటలు.. ఆందోళనలో ఉద్యోగులు

– న్యూస్‌టుడే, సరుబుజ్జిలి, ఆమదాలవలస గ్రామీణం

ప్రజలకు సేవలందించే ప్రభుత్వ భవనాలు అధ్వాన స్థితికి చేరుకున్నాయి. వీటిని ఏర్పాటు చేసి ఏళ్లు గడుస్తున్నా మరమ్మతులకు నోచుకోవడం లేదు. దీంతో ఆయా కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది భద్రత కరవైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా ఆ భవనాల పరిస్థితుల్లో మార్పు రావడం లేదని ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎప్పుడు ఏం జరుగుతుందోనని వాపోతున్నారు.

బిక్కుబిక్కుమంటూ విధులు..

సరుబుజ్జిలి మండల కేంద్రంలో నిర్మించిన మండల పరిషత్తు, తహసీల్దార్, వెలుగు కార్యాలయం, పీహెచ్‌సీ, పశు వైద్య కేంద్రం, విద్యుత్తు సబ్‌స్టేషన్, వ్యవసాయశాఖ కార్యాలయాలకు ఇటీవల తాత్కాలిక మరమ్మతు పనులు చేయించి మమఅనిపించారు. వీటిలో చాలా కార్యాలయాలు మళ్లీ యథావిధిగా మారాయి. దీంతో వర్షాలు పడితే అవస్థలు తప్పడం లేదని ఉద్యోగులు వాపోతున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో పిల్లర్లు బీటలు వారడంతో ఆందోళన చెందుతున్నారు. దీంతో ఉద్యోగులు, సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు.

సరుబుజ్జిలి తహసీల్దార్ కార్యాలయంలో బీటలు వారిన పిల్లరు

పెచ్చులూడుతున్న పైకప్పులు..

అధ్వాన స్థితిలో ప్రభుత్వ కార్యాలయాలు

ఇటీవల వర్షాలకు సరుబుజ్జిలి పీహెచ్‌సీ పైకప్పు పెచ్చులూడి పడింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు తెలిపారు. ● ఆమదాలవలస పశుసంవర్ధకశాఖ ఉపకార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. వ్యవసాయశాఖ, సబ్‌రిజిస్ట్రార్, ర.భ.శాఖ కార్యాలయాలకు సొంత భవనాలు లేకపోవడంతో అద్దె భవనాల్లో కార్యకలాపాలు సాగుతున్నాయి. ● వర్షాలు పడితే పొందూరు వెలుగు కార్యాలయంలో దస్త్రాలు, కంప్యూటర్లు తడిసిపోతున్నాయని సిబ్బంది వాపోతున్నారు. బూర్జ మండలంలో బూర్జ, కాలపర్తి, ఓవీపేట పంచాయతీలకు చెందిన భవనాలు శిథిల స్థితికి చేరాయి.

ఉన్నతాధికారులకు తెలిపాం.. నియోజకవర్గంలో శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ భవనాల సమస్యలపై ఉన్నతాధికారులకు తెలియజేశాం. ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకెళ్లాం. నూతన భవనాల మంజూరుకు కృషి చేస్తామన్నారు.

– ఎం.పావని, వైకుంఠరావు, వాసుదేవరావు, తిరుపతిరావు (నాలుగు మండలాల ఎంపీడీవోలు)

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

? శివారు ఆయకట్టుకు సాగునీరు రావడం లేదు. – వత్సవలస గ్రామస్థులు

● చర్యలు చేపట్టి సాగునీరు అందిస్తాం. – సురేష్, వంశధార కుడికాలువ ఏఈ

? తాళ్లవలసలో మురుగు కాలువలు లేక ఇబ్బంది పడుతున్నాం. – **స్థానికులు**

● కాలువల నిర్మాణానికి ప్రతిపాదన ఉంది. – కృష్ణవేణి, పీడీవో, బోరవానిపేట

– న్యూస్‌టుడే, గార

అక్రమంగా అమర్చిన మోటార్ల తొలగింపు

లావేరు, న్యూస్‌టుడే: లావేరులోని కుళాయిలకు కొందరు అక్రమంగా మోటార్లు అమర్చారు. దీనిపై ఇటీవల అధికారులకు ఫిర్యాదు అందగా సోమవారం చర్యలు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి బాబూరావు పోలీసుల సమక్షంలో అక్రమంగా అమర్చిన సుమారు 50 మోటార్లను తొలగింపజేశారు. అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

దుర్వాసన.. దోమల బెడద

సరుబుజ్జిలి మండలంలోని అవతరాబాదు గ్రామంలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. కాలువ నిర్మాణాలు చేపట్టకపోవడంతో మురుగు రోడ్డుపైనే నిలిచిపోతోంది. దీంతో దుర్వాసన, దోమల బెడద ఎక్కువైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడితే సమస్య మరింత దుర్భరంగా మారుతోందని ఆందోళన చెందుతున్నారు. సమస్యను ఎంపీడీవో ఎం.పావని వద్ద ప్రస్తావించగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

– న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

నీరు రాక.. బోరుమంటోంది

పొందూరు మండలం దల్లిపేట గ్రామంలో కాలనీ పక్కన ఉన్న చేతి పంపు మరమ్మతులకు గురై నెలలు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ సమస్యను ప్రత్యేకాధికారి అప్పన్న వద్ద ప్రస్తావించగా చర్యలు చేపడతామని తెలిపారు.

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

రోడ్డుపై చెత్త.. తొలగించక చింత

అలికాం-బత్తిలి రహదారిలో విద్యుత్తు ఉపకేంద్రం ముందు వ్యర్థాలను గుట్టలుగా వేసి వదిలేస్తున్నారు. వీటిని సకాలంలో పారిశుద్ధ్య సిబ్బంది తరలించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కుక్కలు చేరి వీటిని రహదారిపైకి లాక్కొస్తున్నాయని, ఈ ప్రాంతమంతా అధ్వానంగా మారుతోందని వాపోతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సమస్యను ఈవోపీఆర్డీ వెంకటరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి చెత్త తొలగింపునకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

ప్రజలకు మరింత చేరువగా సేవలు

పొందూరు గ్రామీణం: ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సోమవారం పొందూరు పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన స్వర్ణ గ్రామ కార్యాలయం-3 భవనాన్ని ఆయన ప్రారంభించారు. దీని ద్వారా ప్రజలకు అవసరమైన సేవలను వేగంగా, పారదర్శకంగా అందించాలని సిబ్బందికి సూచించారు.

పేదలకు అండగా సీఎం సహాయ నిధి

పొందూరు: పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పొందూరు పట్టణానికి చెందిన సేనాపతి అన్నపూర్ణ అనారోగ్యానికి గురికావడంతో ఆమెకు సీఎం సహాయనిధి నుంచి రూ.3.50 లక్షలు మంజూరయ్యాయి. ఈ పత్రాన్ని ఆమె కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సోమవారం అందించారు.

రాజీ మార్గమే రాజ మార్గం

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రాజీ మార్గమే రాజ మార్గమని, కక్షిదారులు రాజీ మార్గంతో కేసులు పరిష్కారం చేసుకోవాలని పొందూరు సివిల్ కోర్టు జడ్జి జ్యోత్స్న అన్నారు. సోమవారం పొందూరు కోర్టు పరిధిలో న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ.. సెప్టెంబరు 12న జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందన్నారు. న్యాయవాదులు రమణమూర్తి, అమ్మినాయుడు, బ్రహ్మాజీ, రాము పాల్గొన్నారు.

ట్యాలీ పరిజ్ఞానం విద్యార్థులకు అవసరం

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: విద్యార్థులకు ట్యాలీ, కంప్యూటరైజ్డ్, అకౌంటింగ్‌లో ప్రాయోగిక నైపుణ్యాలు ఎంతో అవసరమని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె.సూర్యచంద్రరావు తెలిపారు. వాణిజ్యశాఖ ఆధ్వర్యంలో పీఎం ఉషా కార్యక్రమంలో భాగంగా ట్యాలీ శిక్షణ కార్యక్రమం సోమవారం కళాశాలలో ప్రారంభించారు. వాణిజ్య శాఖాధిపతి ఎల్.కృష్ణారావు, పద్మావతి, లలితాబాయి పాల్గొన్నారు.

ఐఈఆర్పీ ఉపాధ్యాయుడి మృతికి సంతాపం

రణస్థలం, న్యూస్‌టుడే: రణస్థలం మండలంలో ఐఈఆర్పీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎం.బాలరాజు సోమవారం గుండెపోటుతో మృతి చెందడంపై తోటి ఉపాధ్యాయులు, ఐఈఆర్పీ జిల్లా సంఘం అధ్యక్షుడు పూజారి శ్రీధర్ సంతాపం తెలిపారు. ప్రత్యేకావసరాలు గల పిల్లలకు మంచి సేవలందించారని గుర్తు చేసుకున్నారు.

పెండింగ్ జీతాలు చెల్లించాలి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: టీజీఐ కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలని యూనియన్ గౌరవ అధ్యక్షుడు టి.తిరుపతిరావు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. జిల్లా పరిషత్తు కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేశారు. కరోనా ముందు పరిశ్రమను మూసి వేశారని, అప్పటికే 8 నెలలు జీతాలు బకాయిలు ఉన్నాయన్నారు. తక్షణమే కార్మికులు న్యాయం చేయాలని కోరారు.

పశువైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

సరుబుజ్జిలి: గ్రామాల్లో నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ ఛైర్మన్ ఎస్.సూర్యనారాయణ అన్నారు. షళంత్రి గ్రామంలో వెన్నెలవలస పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో సోమవారం శిబిరం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ రమణమూర్తి, సరుబుజ్జిలి ఏడీఏ ఆనందరావు, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూన రవికుమార్

బూర్జ, న్యూస్‌టుడే: ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమని, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. బూర్జ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కర్నేన దీప అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వ్యవసాయ, పీఏసీఎస్, వీబీ జీ రామ్‌జీ, విద్య, వైద్యం, విద్యుత్తు తదితర శాఖల అధికారులు చేపట్టిన పురోగతిపై వివరించారు. పలు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పదవీకాలం అనంతరం రాజకీయాలకు దూరంగా ఉండనున్నట్లు ఎంపీపీ తెలిపారు. ఎంపీడీవో ఆర్.తిరుపతిరావు, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పల్లె నిద్ర చేస్తూ.. సమస్యలపై ఆరా

ఆమదాలవలస గ్రామీణం, బూర్జ, పొందూరు గ్రామీణం, సరుబుజ్జిలి, శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సోమవారం పలువురు పోలీస్ అధికారులు పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టారు. ఆయా గ్రామాల ప్రజలకు పలు సూచనలు చేశారు. ఆమదాలవలస మండలం బొబ్బిలిపేట గ్రామంలో రామమందిరం వద్ద శ్రీకాకుళం డీఎస్పీ వివేకానంద గ్రామ సభ నిర్వహించారు. ● చీమలవలసలో సీఐ సన్యాసినాయుడు, కొర్లకోటలో ఎస్సై బాలరాజు పాల్గొన్నారు. ● బూర్జ మండలంలోని అప్పలపేట, లచ్చయ్యపేట, సింగన్నపాలెం, మామిడివలస గ్రామాల్లో ఎస్సై ఎం.ప్రవల్లిక, హెచ్‌సీలు నారాయణమూర్తి, ఉమామహేశ్వరరావు, శ్రీనివాసరావు ప్రజలతో మాట్లాడారు. ● వీఆర్ గూడెంలో ఎస్సై రాజేష్ స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ● సరుబుజ్జిలి ఏఎస్సై సీహెచ్ చంద్రినాయుడు మతలబుపేట, రొట్టవలస, కొత్తకోట, డకరవలస, బొత్తడసింగి గ్రామాల్లో పర్యటించి తగాదాలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ● శ్రీకాకుళం రెండో పట్టణ సీఐ ఈశ్వరరావు పుణ్యపు వీధిలో, ఒకటో పట్టణ ఎస్సై హరికృష్ణ కంపోస్టు కాలనీలో పల్లె నిద్ర చేపట్టారు.

బొబ్బిలిపేటలో మాట్లాడుతున్న డీఎస్పీ వివేకానంద

ఉద్యోగ మేళాకు విశేష స్పందన

ఎంపికైన అభ్యర్థులతో ప్రిన్సిపల్ ఎస్.ఎస్.ఎన్ స్వామి, అధ్యాపకులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జ్ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ మేళాకు విశేష స్పందన లభించింది. 560 మంది అభ్యర్థులు హాజరుకాగా 280 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎస్.ఎస్.ఎన్ స్వామి తెలిపారు. ఉప ప్రిన్సిపల్ ప్రసాదరావు, నోడల్ జేకేసీ కో-ఆర్డినేటర్ పైడితల్లి, జి.రాజశేఖర్ పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేయాలి

లావేరు, న్యూస్‌టుడే: లావేరు మండలం మురపాక రెవెన్యూ పరిధిలోని పలువురు రైతులకు సంబంధించి వారసత్వంగా వచ్చిన భూములు పొరపాటున 22-ఏలో నమోదయ్యాయని, వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి న్యాయం చేయాలని గ్రామ మాజీ సర్పంచి పెయ్యల లక్ష్మణరావు కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఫిర్యాదుల విభాగంలో రైతులతో కలిసి అధికారులకు వినతిపత్రాన్ని అందించారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారన్నారు.

పోలీసుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: పోలీసు సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నామని, విధినిర్వహణలో మృతి చెందిన వారి కుటుంబాలకు, విశ్రాంత ఉద్యోగులకు అన్నివిధాలా అండగా ఉంటున్నామని ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పోలీసు వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఉద్యోగ విరమణ ప్రయోజనాలతో పాటు మరణించిన సిబ్బంది కుటుంబాలకు పరిహారం, ఇతర అలవెన్సుల చెల్లింపులో ఎక్కడైనా సమస్యలుంటే తెలియజేయాలని వారి కుటుంబ సభ్యులకు సూచించారు. ఉద్యోగుల కుటుంబాల్లో ఏ సమస్య ఉన్నా నేరుగా 63099 90800 నంబరుకు కాల్ చేసి తనతో మాట్లాడవచ్చని సూచించారు. సహాయక పరిపాలనాధికారి సత్యనారాయణ, ఆర్ఐ కె.నర్సింగరావు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పాతకుంకాంలో స్థానికులతో మాట్లాడుతున్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

లావేరు, జి.సిగడాం, బూర్జ, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. సోమవారం లావేరు మండలం పాతకుంకాంలో 'రెండేళ్ల నమ్మకం - సంక్షేమం, అభివృద్ధి' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలు వివరించారు. తెదేపా మండలాధ్యక్షుడు ముప్పిడి సురేష్, లావేరు పీఏసీఎస్ ఛైర్మన్ కె.దామోదరరావు, ప్రధాన కార్యదర్శి మధుబాబు, రణస్థలం మండలాధ్యక్షుడు కె.సూర్యనారాయణ, ఏఎంసీ మాజీ ఛైర్మన్ తోటయ్యదొర పాల్గొన్నారు. ● ఎంపీ అప్పలనాయుడు జి.సిగడాం మండలం బాతువలో పర్యటించి స్థానికులతో మాట్లాడారు. తెదేపా మండలాధ్యక్షుడు కుమరాపు రవికుమార్, నాయకులు పాల్గొన్నారు. ● ఎమ్మెల్యే కూన రవికుమార్ బూర్జ మండలంలోని అప్పలపేటలో మాజీ సర్పంచి కె.సీతారామరాజు ఆధ్వర్యంలో ఇంటింటికీ పర్యటించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాదరావు, మార్క్‌ఫెడ్ డైరెక్టరు ఆనెపు రామకృష్ణ, నాయకులు ప్రభాకరరావు, సీతబాబు, శ్రీనివాసరావు, కృష్ణ ఉన్నారు.

నిత్యం గందరగోళం.. పొంచి ఉన్న ప్రమాదం

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం గ్రామీణం

శ్రీకాకుళం గ్రామీణ మండలం రాగోలు పరిధి కొత్త రోడ్డు వంతెన వద్ద వాహనదారులు నిత్యం ఇబ్బంది పడుతున్నారు. ఇది జాతీయ రహదారితో పాటు 12 మార్గాలకు అనుసంధానమై ఉంది. దీంతో రోజూ అధిక సంఖ్యలో వాహనదారులు, ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ఈ మార్గాల్లో ఎటువంటి నియంత్రణ చర్యలు లేక వాహనదారులు నిత్యం గందరగోళానికి గురవుతున్నారు. పర్యవసానంగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

కొత్త రోడ్డు కూడలి వద్ద ఇదీ పరిస్థితి..

ప్రధాన ప్రాంతాలకు ఇదే మార్గం..

శ్రీకాకుళం నుంచి విశాఖపట్నం, ఇచ్ఛాపురం వైపు వెళ్లి వచ్చే వాహనాలతో పాటు ఆముదాలవలస రైల్వే స్టేషన్, పాలకొండ, పార్వతీపురం, సరుబుజ్జిలి తదితర ప్రాంతాలకు దీన్నే ప్రధాన మార్గంగా వినియోగిస్తున్నారు. ● 2022 శ్రీకాకుళం- ఆముదాలవలస రహదారి విస్తరణపై వచ్చిన నివేదిక ఆధారంగా ఈ మార్గంలో రోజుకు 10,000 వాహనాలు, 30,000 ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ఈ లెక్కన ఈ సంఖ్య ప్రస్తుతం ఎంత ఉంటుందో ఊహించుకోవచ్చు. ● కొత్త వంతెన కింది భాగంలో ఉన్న ప్రదేశం ఇరుకుగా ఉండడం వల్ల చిన్న వాహనాలు సైతం మలుపు తిరిగేందుకు కష్టతరంగా మారుతోంది. ● సర్వీస్ రోడ్డు నుంచి వచ్చే వాహనాలు, వంతెన కింది నుంచి వచ్చే వాహనాలు 'వి' ఆకారం కూడలి వద్ద తరచూ ఢీకొంటున్నాయి. ఇంతటి రద్దీ ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణకు సిబ్బంది ఉండటం లేదు. హెచ్చరిక బోర్డులు, ట్రాఫిక్ మిర్రర్‌లు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం.. భారీ వాహనాలు మలుపు తిరిగే క్రమంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. హైవే, ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటాం. ఈ ప్రాంతం శ్రీకాకుళం గ్రామీణం, నగరం, ఆముదాలవలస పరిధిలో ఉంది. ఆయా ప్రాంతాల సంబంధిత అధికారులతో మాట్లాడి పోలీస్ పర్యవేక్షణ ఉండేలా చూస్తాం.
– సీఐ పైడపునాయుడు, శ్రీకాకుళం ఒకటో పట్టణం

ఉత్తమ సేవలతో గుర్తింపు

ఈఈ సురేష్ ఉద్యోగ విరమణ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఈ ప్రసాద్

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: సౌర విద్యుత్తు వినియోగంపై అవగాహన పెంచడంలో కార్యనిర్వాహక ఇంజినీర్ గుంటుకు సురేష్ కుమార్ పాత్ర కీలకమని ఈపీడీసీఎల్ పర్యవేక్షక ఇంజినీర్ జీవన్ ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి ఈఈ సురేష్‌కుమార్ ఉద్యోగ విరమణ కార్యక్రమం శ్రీకాకుళం నగరంలోని సర్కిల్ కార్యాలయం ఆవరణలో జరిగింది. ఆయన ముఖ్య అతిథిగా హాజరై సురేష్‌కుమార్ దంపతులను సత్కరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కొత్తగూడెం థర్మల్ విద్యుత్తు కేంద్రంలో సహాయక ఇంజినీర్‌గా ఉద్యోగంలో చేరి అంచెలంచెలుగా ఎదిగి ఉత్తమ సేవలతో గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఈఈ పైడి యోగీశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణాలు కాపాడొచ్చు

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: రక్తదానంతో ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడొచ్చని మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి అన్నారు. డా.ఇంజరాపు మోహనరావు జన్మదినం సందర్భంగా సత్యసాయి ప్రార్థనా మందిరంలో సోమవారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. తలసీమియా బాధితులకు రక్తం నిరంతరం అవసరమని, ఆరోగ్యవంతులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేసి వారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన 30 మందికి జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. డా.మోహన్‌రావు, రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షుడు పి.జగన్మోహనరావు, పెంకి చైతన్య, కె.సత్యనారాయణ, నంది ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్సైలకు సన్మానం

సుదీర్ఘకాలం పాటు పోలీసు శాఖలో సేవలందించి ఉద్యోగ విరమణ చేసిన టెక్కలి ఏఎస్సై పొందూరు వెంకటరమణ, ఏఆర్ విభాగం ఏఎస్సై గండం సత్యనారాయణలను సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి సన్మానించారు. అంకితభావంతో పనిచేసి ప్రజలకు విశిష్ట సేవలందించారని కొనియాడారు. భవిష్యత్తులో కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా జీవనం సాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు, పోలీసు ఉద్యోగుల సంఘ కార్యదర్శి రోణంకి కృష్ణంనాయుడు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తా విభాగం

(c) eenadu